వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 15, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు



## వర్షాభావ ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి



2లో..

## పాలకుల అలసత్వం... వీసీల నిర్లక్ష్యంతోనే




2 లో..

# కేయూ భూములు అన్యాక్రాంతం

గత బీఆర్ఎస్ ఏలుబడిలో నిర్వీర్యమైన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు

చారిత్రాత్మకమైన కేయూ యూనివర్సిటీ గత వీసీ అసమర్థతో మరింత దిగజారిన విద్యా ప్రమాణాలు

ఎమ్మెల్యే నాయిని చొరవతో కేయూ ప్రహారి గోడ నిర్మాణానికి పదికోట్ల నిధులు మంజూరి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త : ఒకప్పుడు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండేవి. కానీ రాను, రాను ప్రభుత్వాల అలసత్వాలతో వీసీల నిర్లక్ష్యం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్వీర్యం అవుతూ వస్తున్నాయి. తెలంగాణకే తలమానికంగా ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యా ప్రమాణాలు తగ్గడమే కాకుండా కేయూ భూములు అన్యాక్రాంతం కబ్జాదారులు విలువైన భూములు చేజిక్కించుకోవడం గత 20 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి జరుగుతుంది. ముఖ్యంగా గత వీసీగా పనిచేసిన తాటికొండ రమేష్ మూడు సంవత్సరాల పదవీ కాలంలో మరింత నిర్లక్ష్యానికి గురైనట్లు ఓరుగల్లు విద్యా మేధావులు వీసీ పనితీరును విమర్శిస్తున్నారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ హయాంలో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో పాలకులు అలసత్వం వహించారన్న విమర్శలు లేకపోలేదు.

## కంటైనర్ లతో ధాన్యం రవాణా సాధ్యమేనా ?

హమాలీల ఆరోగ్యం పట్టించుకోని అధికారులు

కంటైనర్‌లలో వచ్చే ధాన్యంను ములుగు జిల్లా రైస్ మిల్లర్లు యాక్సెప్ట్ చేయగలుగుతారా ?

ముందు ముందు రైతులకు, హమాలీలకు అన్నీ సమస్యలే



6లో..

ములుగు, ప్రభాతవార్త :
ములుగు జిల్లాలో 2024,2025 వ సంవత్సరానికి గాను ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించేందుకు కంటైనర్లు వాడవచ్చునని సంబంధిత అధికారులు పేర్కొనడం బట్టి చూస్తే ములుగు జిల్లాలో ఇది సాధ్యమయ్యే పనేనా ? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా కంటైనర్లు వినియోగించి ధాన్యం సరఫరా చేసిన దాఖలాలు లేవనేది నిజం. ములుగు జిల్లాలో సెక్టర్ 1 లో బిడ్డర్ దాఖలు చేసిన వరంగల్ లారీ ట్రాన్స్‌పోర్టు కు చెందిన వారు స్వంత వాహనాలు మొత్తం కంటైనర్‌లు వినియోగించనున్నారు.



2 లో..

# ఈ రహదారి మృత్యువే

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త: ములుగు జిల్లాలో రహదారులు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహన చోదకులు, పాదచారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రయాణం మరింత కష్టతరమవుతోంది. అధిక బరువుతో ఇసుక లారీలు ఈ రహదారులపై వెళ్తుండడంతో రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కొక్క దగ్గర మూడు అడుగుల లోతు వరకు ప్రధాన రహదారిపై గుంటలు ఏర్పడి వర్షపు నీటితో నిండి ప్రయాణికులు గుంటను గుర్తించలేక ప్రమాదంలో పడిన సంఘటనలు చాలా ఉన్నాయి.

చెరువులను తలపిస్తున్న రోడ్లతో ప్రజల కష్టాలు అధికారులకు పట్టవా...?

108 ఆపత్కాలంలో సమయానికి చేరుకునేదేట్లా...?

రహదారిపై గుంటలు పూడ్చాలంటున్న ప్రజలు

అదిక లోడు ఇసుక లారీలను నిలువరించలేని అధికారుల మౌనం వెనుక మతలబేంటి..?

# పాలకుల అలసత్వం... వీసీల నిర్లక్ష్యంతోనే కేయూ భూములు అన్యాక్రాంతం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలకు రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థుల ఉద్యమానికి ఎంత ప్రాధాన్యత ఉందో అలాంటి ప్రాధాన్యతే కాకతీయ యూనివర్సిటీకి కూడా ఉంది. తెలంగాణ సిద్ధించడానికి ఓరుగల్లులోని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కూడా ప్రముఖ భూమికను పోషించారు. కాగా బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలకే అధిక ప్రాధాన్యతనిచ్చారనే ఆరోపణలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎదుర్కొంది. తద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు క్రమ క్రమంగా విద్య ప్రమాణాలు తగ్గడమే కాకుండా వీసీలు పట్టించుకోకపోవడంతో యూనివర్సిటీల సహజ వనరులు దోపిడికి గురయ్యాన్న విమర్శలు ఓరుగల్లులో బాహాటంగానే వినవస్తున్నాయి. ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ భూములు రూ.వందల కోట్ల విలువ చేసే భూములు కజ్జాలకు గురవుతున్నప్పటికి ఇటు పాలకమండలి కానీ, అటు ప్రభుత్వం కానీ, వీసీలు కానీ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల భూబకాసురులు పేట్రేగిపోయారు. గత 20 సంవత్సరాల నుండి భూబకాసురులు విలువైన కేయూ భూములపై కన్నేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి కొన్ని ఫ్లాట్లుగా చేసి అమ్మినప్పటికి వాటిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందని ఓరుగల్లు వాసులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కాగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి కబ్జాలపై అక్రమ నిర్మాణాలపై కొరడ జులుపించడం, హైడ్రాను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడటంలో విజయం సాధించాడని చెప్పవచ్చు, ముఖ్యంగా చెరువులను పరిరక్షించడమే కాకుండా ప్రభుత్వ భూములను కాపాడుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ముందుకు దూసుకెళుతున్న నేపథ్యంలో ఓరుగల్లు కాకతీయ విశ్వవిద్యాలయలనికి సంబంచిన ఆక్రమణకు గురైన భూములు వెలుగులోకి రావడం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, విద్యావేత్తలు, మేదావుల ఫిర్యాదుతో విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగడం అక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కృషితో సీఎం రేవంత్‌రెడ్డి విశ్వవిద్యాలయం చుట్టూ ప్రహరీ గోడ కోసం పది కోట్ల రూపాయలను ఇటీవలనే విడుదల చేయగా ప్రహారి గోడ నిర్మిస్తుండగానే కేయూ భూములను ఆక్రమించిన ప్రభుత్వంలో భాగమైన సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ పోలీస్‌శాఖ, ప్రైవేటు వ్యక్తులు, అక్రమంగా నిర్మించుకొని బహుళ అంతస్తులు నిర్మించగా విజిలెన్స్ అధికారులు జిల్లా యంత్రాంగం 13 అక్రమ నిర్మాణాలుగా గుర్తించి వాటిని మార్కింగ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ప్రహారి గోడను నిర్మిస్తున్న సందర్భంగా ఈ భూ ఆక్రమణలు వెలుగులోకి వచ్చాయి. యూనివర్సిటీ పరిధి సర్వే చేసి మార్కింగ్ ఇవ్వగా విలువైన వందల కోట్ల భూములు ఆక్రమణకు గురయ్యాయనే విషయం తేటతెల్లమైంది. గత పాలక మండలి కమిటీ సభ్యులైన నాగేంద్రబాబు గతంలో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వానికి ఒక రిపోర్టు తయారు చేసి ఇచ్చినట్లు తెలిసింది. కాగా నాటి పాలకులు, నాటి వీసీ నిర్లక్ష్యంగా వ్యవహించడంతో అక్రమాలపై పాలక మండలి సభ్యులు డా.నాగేంద్రబాబు తయారు చేసిన నివేదిక కనుమరుగైందిన యూనివర్సిటీ విద్యావేత్తలు ప్రభాతవార్తకు తెలిపారు. కేయూలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే కొందరు ప్రొఫేసర్లు సైతం ఈ భూములను ఆక్రమించినట్లు తెలిసింది. అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిసింది. కాగా గత కొన్ని సంవత్సరాలుగా దర్జాగా కబ్జా చేసి విలాసవంతమైన భవనాలు కట్టుకున్న వారందరు తమకున్న రాజకీయ పలుకుబడితో, కోర్టుద్వారా అయినా తమ భూములను, తమ నిర్మాణాలను దక్కించుకోవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా కేయూకు చెందాల్సిన కబ్జాకు గురైన భూములు బావి తరాల విద్యార్థుల కోసం విషాలమైన ప్రాంగణం కోసం ఆట స్థలాల కోసం కేయూ భూములను రక్షించాలని తాత్కాళికంగా కోటర్స్ ఏర్పాటు చేసుకున్న సీఆర్‌పీఎఫ్ పోలీస్ బెటాలియన్ సైతం వారి భూములను కేయూకు వదలాలని అటి పలివేల్పుల రెవిన్యూ మొదలుకొని చుట్టూ హసన్‌పర్తి, భీమారం, పెగడపల్లి డబ్బాలు, చుట్టూ అధికారులు సర్వే చేసి మార్కింగ్ ఇచ్చిన విధంగా కేయూకే భూములు దక్కాలని, అక్రమ నిర్మాణాలను అధికార యంత్రాంగం కూల్చి వేయాలని యూనివర్సిటీ విద్యార్థులు, మేదావులు, ఓరుగల్లు నగర వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరువ,ఆదేశాలు జారీ
## పూడ్చిన రొడ్డు గుంతలు,తొలగిన ఇబ్బందులు

**వార్తకు స్పందన**

**ఆనందం వ్యక్తం చేస్తున్న వాహన ఛోదకులు,ప్రజలు**

**నెల్లికుదురు,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

నెల్లికుదురు మండల కేంద్రం నుండి కేసముద్రం వరకు వెళ్ళు తారసింగ్ బావి హనుమాన్ ఆలయం సమీపంలో మూలమలుపు వద్ద తారురోడ్డుపై వరుస గుంతలతో వాహనాలకు ఇబ్బందిగా మారిన విషయం తెల్సిందే. ఈ విషయంపై ప్రభాతవార్తతో శనివారం ప్రచురితమైన 'రహదారి కాదు ఇది మృత్యుమార్గం' అనే కథనంలో స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ ఈ రహదారి మీదుగా వెళ్ళినందున ఎమ్మెల్యే కారు డ్రైవర్ ఎంత ఇబ్బంది పడ్డారో ఎమ్మెల్యే ప్రత్యేక్షంగా చూసి ఉంటారని,సారు...ఎమ్మెల్యే సారు..మీరు ప్రత్యేక్షంగా చూసిన రొడ్డుపై గుంతలను ప్రమాధాలు కాకముందే పూడ్చి ప్రమాధాలు జరుగక ముందే పరిష్కారం చూపాలని ప్రజలు కొరుతున్నారనే కథనానికి చలించిన ఎమ్మెల్యే మురళినాయక్ తక్షణ ఆదేశాలతో అర్అండ్‌బి అధికారులు శనివారం వరుస గుంతలతోపాటు పెద్దపెద్ద గుంతలను పూడ్చివేసి చదను చేయడంతో రొడ్డు ఇబ్బందులు,


'రహదారి కాదు ఇది మృత్యుమార్గం'

ప్రమాదాలు తొలగినట్లైయిందని వాహన డ్రైవర్లు, ప్రజలు అనందాన్ని వ్యక్తం చేస్తు సమస్యను గుర్తించి తాత్కాలికం పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యను అర్అండ్‌బి అధికారులకు తెలిపి రొడ్డు సమస్యను పరిష్కరించడానికి స్థానిక ఎంపిడిఓ బాలరాజు,ఎంపిఓ పద్మ కృషిని,అర్అండ్‌బి అధికారుల పనితీరును ప్రజలు అభినందిస్తున్నారు.



## వర్షభావ ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి

**మహబూబాబాద్,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోవడం, రోడ్లు, వంతెనలు దెబ్బతినడంతో శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి ప్రధాన రహదారి, వంతెన పాక్షికంగా దెబ్బతినడంతో పరిశీలించారు. సంబందిత శాఖ అధికారులను వరద నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్ట వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఈ రహదారి మృత్యు"వే"..

మొదటి పేజీ తరువాయి

నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటుండడం గమనార్హం. గ్రామీణ ఆర్దిక వ్యవస్థలకు ఆయువుపట్టులాంటి రహదారులు ములుగు జిల్లాలో దారుణంగా మారాయి. వాజేడు,వెంకటాపురం, ఏటూరునాగారం,మంగపేట, తాడ్వాయి మండలాల పరిధిలో ప్రధాన రహదారిపై కొన్ని చోట్ల అడుగుకో గుంత పడి, రాళ్లు తేలి అత్యంత ప్రమాదకరంగా మారిన మార్గాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఒళ్లు హునమవుతోందని ఆవేదన చెందుతున్న సంబంధిత శాఖ అధికార యంత్రాంగం నుండి ఎటువంటి స్పందన లేదు. ఏ మాత్రం ఆదరమరిచినా గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. నరకానికి నకళ్లులా మారిన ఈ పల్లెదారుల నిర్మాణంలో నాణ్యతను పక్కనపెట్టి, అభివృద్ధిని విస్మరించారు. కొన్ని చోట్ల అభివృద్ధి పేరిట పనులు చేపట్టి కంకర పరిచి, తూతూ మంత్రంగా పైన బీటి వేసి సమస్యను మరింత తీవ్రతరం చేశారు. ఈ పరిస్థితి చాల చోట్ల నెలకొంది. ఈ రహదారులు పల్లెలో ప్రజల జీవితాలను ఆర్దికంగానూ ఆరోగ్యపరంగానూ అస్తవ్యస్తం చేస్తున్నాయి. సీజనల్ వ్యాదులతో తీవ్ర ఇబ్బందులతో గూడెలలో నుండి ములుగు జిల్లా కేంద్రానికి కానీ, భద్రాచలం వైపు ప్రయాణించాలన్న ప్రస్తుత పరిస్థితులలో కత్తిమీద సాములా ప్రయాణం తయారయింది. అత్యవసర పరిస్థితులలో ఈ రహదారిలో అంబులెన్స్ వచ్చేసరికి ప్రాణాలు నిలుస్తాయని నమ్మకం లేదు. ఇంకెన్నాళ్లు ఈ రోడ్ల కష్టాలు తమకు కొనసాగక తప్పుతాయేనని ప్రజలు నైరాశ్యంలో మునిగిపోయారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా, పల్లెల్లో రహదారి వ్యవస్థ మాత్రం పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు. అధికారుల పర్యవేక్షణ లోపంతో రోడ్డు నిర్మాణ పనులు దక్కించకున్న గుత్తేదారు తన ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా చేపట్టి,



నాణ్యత లోపం కారణంగా నేడు ఈ రహదారులు ద్వంసం అయ్యే పరిస్థితి దుస్థితికి కారణమయ్యారు. నాసిరకం నిర్మాణానికి తోడు ఏజెన్సీలో రోజురోజుకీ పెరుగుతున్న ఇసుక రవాణాతో వెళ్తున్న లారీల అధిక బరువుతో రోడ్లపైనే చెరువులను తలపిస్తున్న గుంటలు ఏర్పడి ప్రజా రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకంగా మారాయి. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలైన వెంకటాపురం, వాజేడు మండలాల్లో రహదారుల



పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై ఎదిర గ్రామం మొదలుకొని వెంకటాపురం గ్రామం వరకు సుమారు 30 కిలోమీటర్ల పైగా ఉన్న ఈ రహదారిపై ప్రయాణ సమయం గంటపై మాటే....

వాజేడు మండలంలో చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంవరకు కూడా ఇదే దుస్దితి నెలకొంది. పూసూరు వంతెన మొదలుకొని టేకులగూడెం వరకు కూడా ప్రయాణం నరకయాతనే.. ఈ రెండు మండలాల్లో అత్యధికంగా ఇసుక లారీల రాకపోకల వల్లే రహదారి విద్వంసానికి ప్రధాన కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో మారుమూల ప్రాంతాల నుండి బాహ్య ప్రపంచానికి రావాలంటే ఈ రహదారే దిక్కు కానీ ఆటోలు, కార్లు, వంటి వాహనాలను ఆశ్రయించి వేగంగా గమ్యానికి చేరుకోవాలన్నా ఆశ ఆడియాసే అవుతుంది.

### ప్రజల గోడు పట్టేది ఎవరికి....?

గుంతలు పూడ్చాలని గ్రామస్తుల రాస్తారోకోపై జిల్లా అధికాయ యంత్రాంగం స్పందిస్తారో లేదో... వేచి చూడాలి. వెంకటాపురం మండల కేంద్రంలో గుంతలరోడ్లతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అవస్దలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. అధికలోడు ఇసుక లారీలతో రోడ్డు అద్వానంగా ఉన్నాయని రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చర్ల ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ శనివారం వెంకటాపురం మండల కేంద్రంలో స్థానికులు రాస్తారోకో చేశారు. రాత్రివేళల్లో ఈ మార్గంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై సకాలంలో వెళ్లలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు నాయకులు గ్రామాలకు వచ్చి రోడ్డు వేస్తామని చెప్పి ఆ తరువాత రహదారిని పట్టించుకోవడం లేదని ఆయా గ్రామస్థులు నిరసన వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

### ఇసుకాసురుల కాసుల కక్కుర్తికి ద్వంసమైన రోడ్డు - సిపియం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు : గ్యానం వాసు



చర్ల నుండి వెంకటాపురం మండల కేంద్రానికి నిత్యం రయ్ రయ్ మని ఇసుక లారీలు నిమిషాల వ్యవదిలో పదుల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. అధిక లోడుతో ఇసుకను తరలిస్తున్న ఈ లారీల వల్ల ఈ మార్గంలోని ఆర్అండ్‌బి రహదారి చిద్రమైపోయింది. అడుగడుగునా గుంటలు ఏర్పడి ప్రమాదానికి నిలయాలుగా మారాయి. వెంకటాపురం మండలంలోని ఇసుక రీచ్‌ల నుంచి ప్రతి రోజు వందల సంఖ్యలో లారీలలో ఇసుకను తరలిస్తుండడంతో ఈ రహదారి రూపురేఖలు కోల్పోయింది. కోట్లాది రూపాయల ప్రభుత్వనిధులతో వేసిన తారరోడ్డు తన రూపురేఖలు కోల్పోయి పలుచోట్ల మట్టి రోడ్డుగా మారిపోయింది. ఈ రహదారి గుండా ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, కళాశాల విద్యార్దులు ఈ మార్గంలో ప్రయాణం చేస్తూ ఉంటారు. వందల సంఖ్యలో ఇసుక లారీలు ఇసుకను అధిక లోడుతో తీసుకువెళుతుండడంతో రోడ్డుపై ఉండే దుమ్ము ప్రయాణికులను కమ్మేస్తుంటుంది. ఈ కాలుష్యంతో ద్విచక్రవాహన దారులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుకాసురుల ధన దాహానికి ఈ రహదారి ద్వంసం కావడంతో రోడ్డుపై ఏర్పడ్డ గుంటలను రాత్రివేళ వాహనదారులు గమనించలేక ఆ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్న అధికారులు నిద్రమత్తు నటిస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఖానాపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో కీర్తి సుగుణమ్మ ఉదయం మరణించారు. వారు కటిక పేదరికం చూసి గ్రామస్తులు విలేజ్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రుపు ద్వారా 25వేల రూపాయలు కుటుంబ సభ్యులను అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులు కూస కుమార్, ప్రధాన కార్యదర్శి తోట రవి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ చెంచాల కృష్ణ, బైరగోని సుధాకర్, కమిటీ సభ్యులు గ్రామస్తులు వెన్ను సమ్మయ్య, మేడి సమ్మయ్య, తాళ్ల సంతోష్, బాషబోయిన ఐలయ్య, మాట్రాజు అజయ్, గాలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ బాషా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిద్దార్ధ హైస్కూల్‌లో హింది బాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సిద్దార్ధ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హిందీ బాషపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలన్నారు. దేశ ఐక్యతను చాటడానికి బాష ఎంతో దోహదం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు హిందీ బాషపై సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు బొనగాల రమేష్, మాడుగుల కుమారస్వామి, ముదురు పద్మ, మేడి రమేష్, మాడుగుల కుమారస్వామి, ముదురు పద్మ, మేడి రమేష్‌గౌడ్, జక్కుల జగదీశ్వర్, కృష్ణమోహన్, వల్ల వేణు, దామెర గణేష్, రాజు, విష్ణు, కోటేశ్వర్, రమేష్, కళ్యాణ్, జున్నుతుల కవిత, రోజా, రాణి, సృజన తదితరులు పాల్గొన్నారు.

**-పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో...**

మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో హిందీ బాష దినోత్సవం పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉపాన్యాస పోటీ క్విట్ పోటీలు నాటికలు, గేయములు, గీతములు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, హిందీ టీచర్ బండారు బిక్షపతి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణమూర్తి, శాంతమేరి, హరి, శ్రీను, నరసింహరాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ రెడ్లవాడ సొసైటి వైస్ చైర్మన్

నెక్కొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్లవాడ సొసైటి వైస్ చైర్మన్ రోజనల సంపత్‌కుమార్ పేదల పెన్నిధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ పట్టణ అద్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ మైపాల్‌రెడ్డి, వెంకటాపురం గ్రామ పార్టీ అద్యక్షులు వంగాల బాబు, నాయకులు అనిల్‌కుమార్, బండారి కొండపల్లి వెంకటేశ్వర్లు, కొండపల్లి సురేందర్, గుజ్జేటి సురేష్, గాడిదల సూరయ్య, బొమ్మగాని యాదగిరి న్యాల సుధాకర్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని పాతముగ్ధుంపురం గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన పటాన్ చిన్న మదర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని పరామర్శించినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు బండారి సత్యం, ననుమాస కర్ణాకర్, మండల నాయకులు పోలెపల్లి బిక్షపతి, శంకేసి రంజిత్, మంచిక సదానందం, సుంకరి రాజు, సుంకరి సదయ్య, పటాన్ యాకుబ్, సయ్యద్ యాకుబ్, పాషా, సఫీ, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సహాయ ఉపాధ్యాయుల బదిలీ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులంతా బదిలీ అయ్యారు. గత ఏడాది బదిలీ కావాల్సి ఉండగా కోర్టు కేసుల నేపథ్యంలో బదిలీ నిలిచపోయాయన్నారు. కాగా కోర్టు తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వ బదిలీ ప్రక్రియ చేపట్టింది. శనివారం ఉదయం ఏడు గంటలకు బదిలీ అయినట్లు మొబైల్ ఫోన్‌లకు సమాచారం వచ్చిందన్నారు. అట్టి సమాచారంతో వారంతా ఆన్లైన్లో ఆర్డర్ కాపీలను తీసుకొని బదిలీ చోటికి తరళి వెళ్లారు. కాగా ఒక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి, సంగెం మండల గవిచర్లకు వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, నెక్కొండ మండలానికి బదిలీ అయ్యారు. అలాగే మిగతా ఉపాధ్యాయులు ఇతర మోడల్ పాఠశాలలకు బదిలీపై వెళ్లారు. నియమితులైన నాటి నుండి నేటి వరకు సుమారు 11 సంవత్సరాలు వీరంతా ఒకే చోట పని చేసి బదిలీపై వెళ్లడంతో విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు.

**-నూతన ప్రిన్సిపాల్‌గా జ్యోతి....**

అమీనాబాద్ మోడల్ పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా చిట్ట జ్యోతి నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మోడల్ పాఠశాల నుండి బదిలీపై అమీనాబాద్‌కు వచ్చారు. అలాగే ప్రిన్సిపాల్‌తో సహా మొత్తం 20మంది నూతన ఉపాధ్యాయులు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.

## ఉచితవైద్య శిభిరానికి మందులు వితరణ

గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో అనుభవజ్ఞులైన వివిధ రకాల వైద్యనిపుణులచే శనివారం నిర్వహించిన మెగా వైద్యశిభిరంనకు తనవంతు సహకారంగా మండల కేంద్రంలోని సురేఖ మందులషాపు యజమాని కమల్‌కుమార్ అగ్రవాల్ ఉచితంగా మందులను వితరణ చేశారు. ఈసందర్బంగా కమల్‌కుమార్ అగ్రవాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములు సమక్షంలో 6500 రూపాయల విలువచేసే మందులను ఉచితంగా అందించారు. అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచితంగా వైద్యం అందించడం కోసం వివిధ సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. అందుకు నావంతు సేవా సహకారంగా మందులు అందిండం ఎంతో ఆనందంగా ఉందని మానవసేవయే మాధవసేవ అని పెద్దలు చెప్పి నానుడి గొప్పదన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హన్మంతరావు, డాక్టర్ అన్నపూర్ణ, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత : కేసు నమోదు

చిట్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రావన్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన ఇందారపు కొమురయ్య, మోరే సుశాంత్, కొత్తూరు శేఖర్, గొర్రె చంద్రయ్య, కన్నూరి నరేష్‌లకు చెందిన ట్రాక్టర్‌లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తుండగా జడల్‌పేట వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. ఐదుగురు ఓనర్‌లపై, డ్రైవర్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. దాడుల్లో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, కానిస్టేబుల్‌లు నవీన్, అస్లాం, లింగన్న, జి.మమత, ఏ.మమత, టిఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

రేగొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బమ్మ అశోక్(40) వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి స్నానం చేసి ఇంటి ముందు ఉన్న దండంపై ఆరేసిన బట్టలు తీస్తుండగా కరెంట్ షాక్ తగిలింది. దీంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. ఇల్లు రేకుల షెడ్ కావడంతో ఇంట్లోకి వచ్చే కరెంట్ తీగ ఐరన్ పైపులకు తాకి బట్టలు ఆరేసే దండానికి కరెంటు రావడంతో కరెంట్ షాక్‌కు గురై మృతి చెందినట్లు స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. ఈసంఘటనపై మృతుని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంగటన స్థలానికి విద్యుత్ అధికారులు చేరుకొని సంఘటన వివరాలను సేకరించినట్లు తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు. విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## గంజాయి స్వాధీనం ఇద్దరు అరెస్టు : సిఐ జగదీష్

### కేజీలు 5,విలువ రూ.1లక్ష 26వేల 750

నెల్లికుదురు,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ నిషేదిత గంజాయిని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న క్రమంలో సమాచారం మేరకు గంజాయి పట్టుకుని స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తొర్రూరు సిఐ జగదీష్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...నెల్లికుదురు పోలీసులకు అందిన పక్క సమాచారం మేరకు మహబాద్‌నుండి ఇద్దరు వ్యక్తులు నెల్లికుదురు మీదుగా తొర్రూరు వైపు 5కేజీల 070గ్రాముల గంజాయి,విలువ రూ.1లక్ష 26వేల750 విలువైన గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న క్రమంలో ఎస్సై రమేష్‌బాబు నేతృత్వంలో వాహనంతోపాటు ఇద్దరు వ్యక్తులను,గంజాయిని పట్టుకుని విచారించగా ఒడిస్సాకు చెందిన (1) నరేంద్ర ఖిల్లా తండ్రి రామచందర్ (2) బపన్ రె తండ్రి బిదన్ రెలను అరెస్టు చేసి,కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.కాగ చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న ఎస్సైతోపాటు పోలీసులను జిల్లా ఎస్పి రామ్‌నాథ్ కేకన్ అభినందించినట్లు తెలిపారు.



# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**-బిజెపి సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు**



కాటారం, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో బిజెపి కాటారం మండల శాఖ అధ్యక్షుడు బండం మల్లారెడ్డి అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మంథని నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్ రావులు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాలైన కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదుపై చాలా శ్రద్ధ చూపుతుందని, పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కన్వీనర్ క్యాతం వెంకటరమణ, మంథని నియోజకవర్గ కన్వీనర్ మచ్చగిరి రాము, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల రాజేంద్రప్రసాద్, కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## సబ్ కలెక్టర్ కార్యాలయ సూచిక బోర్డు ఏర్పాటు

కాటారం, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సబ్ కలెక్టర్ కార్యాలయానికి సూచిక బోర్డును అధికారులు శనివారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలోని రైతువేదికకు వెళ్ళే దారిలో సబ్ కలెక్టర్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయం, కాటారం రెవెన్యూ సబ్ డివిజన్ పేరుతో సూచిక బోర్డును కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ ఆధ్వర్యంలో సిబ్బందిచే ఏర్పాటు చేపించారు. కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం ప్రసాదం పంపిణీ

ముగుళ్లపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని సాంభమూర్తి దేవాలయ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహ అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు బైరవబట్ల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ..వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహ అన్నదాన ప్రసాదం కార్యక్రమ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహ అన్నదాన కార్యక్రమం చేపట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన మన సాంప్రదాయాలు, ఆచారాలను ముందుకు తీసుకువెళ్లిన వాళ్లం అవుతామని తెలిపారు. కార్యక్రమ విజయవంతం అయ్యేలా ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞత తెలిపారు. కమిటీ అధ్యక్షుడు క్యాతరాజ్ రమేష్, వడ్లకొండ అశోక్, మాల్సని నరసింగరావు, శ్రీధర్, బ్రహ్మం, కుమార్, రాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)

కాటారం మండలంలోని ఆయా గ్రామాలలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన బోగిరి ప్రవళిక, కోట రాజయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని, పాగే మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. నస్తూర్‌పల్లి గ్రామంలో మెరిజాల వెంకటయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా శంకరాంపల్లి గ్రామంలో కందికొండ వైష్ణవి మీతీ చెందదగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోత శ్రావనన కంటి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో పుట్ట మధూకర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూర వెంకటేశ్వర రావు, గాలి సడవలి, మండల నాయకులు ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, కొండ తిరుపతి, పాడేటి లింగయ్య, జక్కు శ్రావణ్, నస్తూర్‌పల్లి మాజీ సర్పంచ్ నిట్టూరి శేఖర్, జాగిరి మహేష్, తాటి రాజ్ కుమార్, కన్నీరు స్వామి, పాగే సమ్మయ్య, అజ్మీరా దేవ నాయక్, రజాకర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

**-టియుఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య**

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యకారుల ఫోరం జనచైతన్య యాత్ర ఈనెల 16న సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, ఈయాత్రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి హజరుకానున్నారని టియుఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఈయాత్రకు అత్యధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారులు జోగుల సమ్మయ్య, పున్నం రవి, దొంగల రాజేందర్, వెంట సదానందం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి భాషా జ్ఞానాన్ని కలిగి ఉండాలి

చిట్యాల, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)



ఎన్సీ ఈఆర్టీ నిబంధనల మేరకు ప్రతి విద్యార్థి మూడు భాషలపై అవగాహన కలిగి ఉండాలని మండలంలోని జడల్‌పేట ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ అన్నారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిభ పాట పోటీలు నిర్వహించారు. హిందీ పఠణ పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, హిందీ అధ్యాపకురాలు రజితలు మాట్లాడుతూ..పాఠశాల విద్యా కమీషన్ ఆదేశానుసారం ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఆంగ్ల మాధ్యమాలలో ప్రావీణ్యత కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని, లావణ్య, శరత్ బాబు, రఘుపతి, లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం

చిట్యాల, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని పోశమ్మమ్మ గల్లీ బాయ్స్ వినాయక మండపం వద్ద శనివారం మహ అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ బేకు సుమల-వేణు దంపతులు మహ అన్నదాన ప్రసాదాన్ని నిర్వహించగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

కాటారం, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)



కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళశాలకు చెందిన పి.అరవింద్ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 8న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాయ్స్ సెలక్షన్స్ ట్రైల్స్‌ను నిర్వహించారు. ఇట్టి పోటీలలో కాటారం గిరిజన బాలుర గురుకులం నుండి క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబర్చి కరీంనగర్ జట్టుకు ఎంపికవడంతో పాటు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పిడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెల్డి నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి స్వగ్రామమైన గుంటూరుపల్లిలో దశదినకర్మ శనివారం జరిగింది. కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గ్రామానికి చెందిన నల్లూరి శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతుండగా అతని ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, కామిడి రత్నాకర్ రెడ్డి, చందర్, శ్రీనివాస్, పువ్వాటి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# చదువుకున్న పాఠశాలకు ఎస్పీ రూపేష్ ఔదార్యం

**-దాతల సహకారంతో**

**42 లక్షల చెక్కులు అందజేత**

**-ప్రభుత్వ పాఠశాల**

**బలోపేతంపై మమకారం**

*హసన్ పర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

కడు పేదరికంలో ఉండే, ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి, దేశం గర్వించే విధంగా ఐపీఎస్ సాధించిన హసన్ పర్తి వాసి, సంగారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌గా, విధులు నిర్వహిస్తున్న చెన్నూరి రూపేష్ శనివారం తాను చదువుకున్న స్థానిక ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్ ఆవరణలో ఉన్న కళాశాల స్థితిగతులను, బాలికల ఉన్నత పాఠశాల పరిస్థితులను, బాలుర పాఠశాల విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు రెండు గంటలసేపు పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో మాట్లాడుతూ.. పాఠశాలలో అవసరమైన కనీస సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డిజిటల్ లైబ్రరీ, జూనియర్ కళాశాలపై సెమినార్ హాల్, ఇతర అవసరాలను తీర్చుటకు ముందుకు వచ్చినట్లు




ఆయన తెలిపారు. సంగారెడ్డిలో వందల మందికి ఉపాధి కల్పిస్తున్న ఫ్యాక్టరీల అధినేత సత్యనారాయణ, వినోద్‌లు పాఠశాల అవసరానికి 25 లక్షల చెక్కులను కలెక్టర్ ద్వారా పాఠశాల ప్రిన్సిపాల్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో తయారు చేయబడిన సుమారు 7 లక్షల విలువ గల స్టడీ మెటీరియల్ రూపేష్ పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమని అన్నారు. విద్యార్థులు సైతం వాటిని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని, తద్వారా దాతలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో అవసరమైన అభివృద్ధి చేయుటకు అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైనందున తమ ద్వారా రూ.10లక్షలను విడుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీల అధినేతలైన సత్యనారాయణను, ఉదయ్‌లను పాఠశాల సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మంచి మార్కులతో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలను బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా, దాని అభివృద్ధిని భుజస్కందాలపై వేసుకొని ముందుకు వచ్చిన ఎస్పీ రూపేష్‌ను పాఠశాల సిబ్బంది, కళాశాల సిబ్బంది, స్థానిక పోలీస్ యువకులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ్ నరసింహ చారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, బాలుర స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సుమా దేవి, స్థానిక నాయకులు విద్యాసాగర్, ఆకుతోట రాంబాబు, చెన్నూరి రవి, శీలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా

**-ఎస్ఐ ప్రమోద్‌కుమార్**

*శాయంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త*



అన్ని దానాల కంటే అన్నదానం మహాగొప్పదని శాయంపేట ఎస్ఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్‌బిఐ కానలీ పత్తిపాక రోడ్డులో గణపతి మంపడం వద్ద గ్రామానికి చెందిన బాసాని పద్మ జయప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ ప్రమోద్‌కుమార్ పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విఘ్నేష్వర్, యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ కులగణపై కోర్టు తీర్పును అమలు చేయాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




ఎన్నో ఉద్యమాల ఫలితంగా ఇటీవల తెలంగాణ హైకోర్టు బీసీ జనగణనపై వచ్చిన తీర్పును అనుసరి తెలంగాణ ప్రభుత్వం మూడు నెలలోపు సమగ్ర కుల జనగణన జరిపి, స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆల్ ఇండియా బీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ డిమాండ్ చేశాను హనుమకొండ జిల్లా కేంద్రం కుమార్‌పల్లిలో ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు లేని విధంగా సమగ్ర కుల జనగణన జరిపి బీసీలకు న్యాయం చేయాలని 50 శాతం సీలింగ్ విధానాన్ని అధిగమించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నారు. కుల జనగణన అంశము కేంద్ర ప్రభుత్వం చూడాల్సిన అంశమని, కావాలనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మీదకి నెట్టి బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా సమగ్ర కులజనగణన జరిపి బీసీల రిజర్వేషన్ల పెంపుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ సారంగపాణి, తాటికొండ సుద్గుణ, పీ.వెంకటచారి, నలబాల రవికుమార్, నారాయణగిరి రాజు, నలుబోలు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ వెంటనే చెల్లించాలి

**-రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇంకా భాస్కర్**

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం నిలబెట్టుకోవాలని, రైతులకు రుణమాఫీ మాదిరిగా 2 లక్షల రుణమాఫీని లక్షల మంది ఎదురుచూస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే రుణమాఫీతో పాటు రైతు భరోసా లాంటి పథకాలను వెంటనే ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తంగళ్ళపల్లి రమేష్

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో ఇటీవల మరణించిన అంబాల వెంకటస్వామి మృత దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.. అంబాల వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ కోరుకున్నటు కష్టంలో తోడుగా కన్నీళ్లలో అండగా పొన్నం యువసేన అందుబాటులో ఉంటుందని పొన్నం యువసేన అనే పేరుతో నడిచేటువంటి కార్యక్రమాలు నిరంతరం నిరుపేదల కోసమే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం నఅఇల్ కుమార్, మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్, యూత్ సీనియర్ నాయకులు రమేష్ చారి, అంబాల జగన్, అంబాల మధు, అంబాల కిట్టు, దాట్ల సాగర్, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మీడియా పాయింట్ ప్రతినిధులు

*హసన్ పర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*



నూతనంగా ఏర్పడిన హసన్ పర్తి మీడియా పాయింట్ ప్రతినిధులు శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీకై వచ్చిన కలెక్టర్‌ను మీడియా పాయింట్ ప్రతినిధుల బృందం కలిసి గ్రామంలోని సమస్యలను, విలేకరుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌ను కలిసిన వారిఒల మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గోలే రవీందర్, ఉపాధ్యక్షుడు నద్దునూరి బాబు, కోశాధికారి తాళ్లపల్లి సాయికుమార్, వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్, కమిటీ సభ్యులు కనుకుంట్ల సతీష్, గడ్డం సంపత్‌లతో పాటు వేల్పుల ఓదెలు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాలు మారిన శాయంపేటకు అంబులెన్స్ లేదు

**-దళిత సంఘ నాయకుడు మారెపల్లి సుధాకర్**

*శాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*



ప్రభుత్వాలు మారిన శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ లేదని దళిత సంఘ నాయకుడు మారెపల్లి సుధాకర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేశానని మాటలు చెప్పడం తప్ప చేతల ఎమ్మెల్యే కాదని పేర్కొన్నారు. ప్రజాపాలనతో శాయంపేట మండలానికి ఒరిగింది ఏమి లేదని, ప్రజా అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే మీటింగ్లు పెట్టడమే తప్ప చేతల్లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక హెల్త్ సెంటర్‌కు ప్రాథమిక చికిత్స కోసం పేద ప్రజలు వెళ్లినప్పుడు అక్కడ రోగికి తీవ్రమైన ఆరోగ్య సమస్య ఏర్పడినప్పుడు, మెరుగైన చికిత్స కోసం అక్కడి వైద్యులు, వరంగల్ ఎంజిఎంకి పంపించాలన్నారు. అంబులెన్స్ లేకపోవడంతో చికిత్స కోసం వచ్చిన పేద ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయపడాల్సిన పరిస్థితులు ఉందని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే మాటలు చెప్పుడే కాకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే అంబులెన్స్ వెంటనే కేటాయించి పేద ప్రజల ప్రాణాలు కాపాడాల్సిందిగా కోరారు. లేని పక్షంలో శాయంపేటలో ఉన్న దళితులంతా కలిసి అంబులెన్స్ వచ్చే దాక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పోయిందని విద్యార్థి ఆవేదన

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పోయిందని ఎవరికైనా దొరికతే తన సర్టిఫికేట్ తనకు అందజేయాలని ప్రాదేయ పడుతూ ఓ బాధిత విద్యార్థిని ప్రభాతవార్తకు తన గోడును వెల్లబోసుకుంది. వివరాల్లోకి వెళితే మాలోతు సాత్విక తండ్రి శాములు అనే విద్యార్థిని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో, నాగోల్, హైదరాబాద్‌లో విద్యనభ్యాసించినట్లు గత మార్చి 2024లో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరై (హెచ్‌టీఎన్‌వో.2458267293) పాసైనట్లు కాగా గురువారం కాజిపేట నుండి హనుమకొండకు ఆటోలో ప్రయాణిస్తుండగా అదృష్టవశాత్తు పోయిందని ఎన్ని ప్రయత్నాలు చేసినా తనకు దొరకలేదని దీంతో పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. ఎవరికైన తన సర్టిఫికేట్ తరసాపడితే పోలీస్టేషన్ ద్వారా అందించాలని వారు పేర్కొన్నారు.

# కంటైనర్ లతో ధాన్యం రవాణా సాధ్యమేనా?

**మొదటి పేజి తరువాయి**

గత నాలుగు రోజులుగా ప్రభాతవార్త పరిశోధించిన దానిలో మొత్తం 16 వాహనాలను ఆధారాలతో సేకరించడం జరిగింది. అయితే అధికారులు కంటైనర్లు కూడా గూడ్స్ క్యారీయర్స్ నేని వాటిలో కూడా ధాన్యం తరలించవచ్చుననేది వారి వాదన, అయితే ధాన్యం రవాణ చేసేందుకు వినియోగించే వాహనాలు చేపలు రవాణ, పౌల్ట్రీ రవాణ, సిమెంట్ ట్రాన్స్ పోర్టుకి వాడే వాహనాలు ధాన్యం టెండర్లలో వాడకూడదనే నిబంధన ఉందని వారిచ్చిన వివరణలో పేర్కొన్నారు. ఈ క్రమంలో యాక్ట్ 7 ప్రకారం క్లాజ్ 20 లో గూడ్స్ క్యారియర్ అని ఉన్నందునే కంటైనర్ కూడా గూడ్స్ వాహనంగా పరిగణించి ధాన్యం రవాణకు అనుమతిస్తున్నారని డిఎం పేర్కొన్నారు. అయితే కంటైనర్లు తేలిక పాటి వస్తువులను రవాణాకు వినియోగిస్తారనేది తెలిసింది. అయితే అన్ని సరుకులు రవాణచేసే వాహనాలకు కూడా గూడ్స్ క్యారియర్ అని ఉన్నందున, ఓపెన్ బాడీని చూసుకోకుండా, కంటైనర్లను ఆధారాలతో ప్రభాతవార్త చూపెట్టినప్పటికీ అవేమి పట్టించుకోకుండా సివిల్ సప్లై అధికారులు కంటైనర్లను వినియోగించవచ్చునని ఖరాఖండిగా చెప్పుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో డిఎం సివిల్ సప్లై అధికారులు కొత్తపోకడలకు ఆజ్యం పోస్తున్నారు. ఇది రైతులకు మేలు చేసేందుకా లేక కాంట్రాక్టర్‌కు మేలు చేసేందుకా అనేది చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజులల్లో కంటైనర్లు వినియోగించి ధాన్యం సరఫరా చేయగలుగుతారా అనేది సందేహంగా ఉంది. గత అనుభవాలను చూస్తే కొన్ని సందర్భాలలో రైతులు కల్లాల వద్దనే ధాన్యం ఆరబోసి గన్నీస్‌లలో నింపి కాంటాలు పెట్టారు. అయితే ఓపెన్ బాడీ లారీలు వరిపొలాల వద్ద ఉన్న కల్లాల వద్దకు వెళ్లి ధాన్యం బస్తాలు లోడ్ చేసుకొని తీసుకెళ్లేవారు. ప్రస్తుతం జరిగిన టెండర్లలో 2, 3 సెక్టర్ టెండర్‌దారులు ఓపెన్ బాడీ లారీల వివరాలను సమర్పించారు. కానీ 1వ సెక్టర్ వరంగల్ లారీ ట్రాన్స్ పోర్టు వారు 20 స్వంత వెహికిల్స్‌లో సుమారు మొత్తానికి మొత్తం కంటైనర్ వినియోగించేందుకు టెండర్ బిడ్‌లో సమర్పించారు. ఈ వాహనాలు కంటైనర్లను వినియోగించి వాటికి సంబంధించిన వివరాలను సివిల్ సప్లై అధికారులకు బిడ్డర్‌లో సమర్పించినట్లు తెలిసింది. ఈ నేపధ్యంలో వార్త దినపత్రికలో వచ్చిన కథనాలపై స్పందించిన అధికారులు ధాన్యం సరఫరాలో కంటైనర్లను వినియోగించవచ్చని స్పష్టంగా పేర్కొంటున్నారు. మరీ ఈ కంటైనర్లు ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో తిరుగగలుగుతాయా ?, గ్రామాల్లో కేవలం 10 నుండి 20 ఫీట్ల వరకు మాత్రమే రోడ్లు వెడల్పు ఉంటుంది. అలాగే కల్లాల వద్దకు కంటైనర్లు వెళ్లగలుగుతాయా అనేది ప్రశ్నార్ధకం. గ్రామాలలో కంటైనర్‌లు వెళ్లాలంటే ప్రధానంగా విద్యుత్ తీగలు అడ్డంకిగా మారుతాయి. ఇవన్ని పట్టని అధికారులు సెక్టర్ 1 లో కాంక్రటాక్టర్ వినియోగించే కంటైనర్లను అనుమతివ్వడంలో అంతర్యమేమిటని పలువురు పేర్కొంటున్నారు. కొంత మంది రైతులు, రైతు సంఘాల నాయకులు కంటైనర్ల వినియోగం సరికాదని, దీనితో రైతులకు మేలు కంటే కీడే ఎక్కువగా జరుగుతుందని పేర్కొంటున్నారు.

**కంటైనర్లలో వచ్చే ధాన్యంను రైస్ మిల్లర్లు ఒప్పుకుంటారా ?**

**హమాలీల ఆరోగ్యం అధికారులకు పట్టదా ?**

ములుగు జిల్లాలో ఇప్పటికే సిఎంఆర్ రైస్‌ను ప్రభుత్వానికి అందించడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ములుగు రైస్ మిల్లర్లు కంటైనర్లలో వచ్చిన ధాన్యంను ఒప్పుకుంటారా ? లేక నిరాకరిస్తారా ? అనేది వేచి చూడాల్సి ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యంను మిల్లు యజమాని మొదట ఎఫ్ఏక్యూ కోసం సాంపిల్ తీసుకుంటారు. అయితే కంటైనర్లలో వచ్చిన ధాన్యంను రైస్ మిల్లర్లు సాంపిల్ సేకరణ తీసుకునే పరిస్థితులు ఉండవు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యంను ప్రతి బస్తా నుండి సాంపిల్ తీసుకొని తేమ శాతం, క్వాలిటీని నిర్ధారించాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే ధాన్యంను మిల్లర్ దిగుమతి చేసుకుంటారు. ఇదిలా ఉంటే ధాన్యంను లారీలలో ఎగుమతి చేసే హమాలీలు కంటైనర్ వాహనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రానుంది. అదేలా అంటే కంటైనర్‌లు క్లోజ్‌డు బాడీ కలిగి ఉంటుంది. అందులోకి కనీసం ఏ మాత్రం గాలి రాకుండా ఊపిరాడని పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో హమాలీలు ఒక కంటైనర్‌లో ధాన్యం లోడ్ చేయాలంటే కనీసం 3 నుండి 4 గంటల సమయం పడుతుంది. కంటైనర్‌లలో ధాన్యం ఎగుమతి చేసే సమయంలో హమాలీలు ఉడుకపోతకు గురవ్వడమే కాకుండా, ఊపరి తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. చెమట పోసి త్వరగా అలసిపోతారు. కంటైనర్ వినియోగంలో లోపల ఉండే హమాలీలు ధాన్యం నుండి వచ్చే డస్ట్ కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు సోకే అవకాశం మెండుగా ఉంటుంది. అదే ఓపెన్ బాడీ కలిగిన లారీలలో ధాన్యం ఎగుమతి చేసే హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు, బయటి గాలి తగులుడం వలన హమాలీలు అలసిపోరు, వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావనేది వాస్తవం.

**ధాన్యం సరఫరాలో కంటైనర్‌లు వినియోగిస్తే సహించం**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**



ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయడంలో కంటైనర్‌లు వినియోగించరాదని ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. కంటైనర్‌ల వాడకం వలన హమాలీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతారని, కంటైనర్ అనేది క్లోజ్‌డు బాడీ కలిగి ఉంటుందని, దీనితో హమాలీలు ఉక్కపోతకు గురవుతారని, చెమటలు పట్టి త్వరగా అలసిపోతారని అన్నారు. అలాగే కంటైనర్ లోపల ధాన్యం సంచులు, ధాన్యం నుండి డస్ట్‌ను హమాలీలు పీల్చుకోవడం వలన వారికి ఊపరితిత్తుల వంటి శ్వాసకోస సంబంధిత వ్యాధులు వచ్చి అనారోగ్యం పాలవుతారని ఆయన ఆవేదన చెందారు. అలాగే రైతుల ధాన్యం కొన్ని సందర్భాలలో కల్లాల వద్దనే ఆరబెట్టుకొని అక్కడే వడ్లు బస్తాలలో నింపుతారని, కంటైనర్ లు అయితే అక్కడి దాకా వెళ్లడం కష్టంగా ఉంటుందని అన్నారు. అటు రైతులు, ఇటు హమాలీల ఆరోగ్యం దృష్టా అధికారులు కంటైనర్‌లను వినియోగించరాదని జంపాల రవీందర్ కోరారు.

# గొర్రెల పంపిణీని తక్షణమే ప్రారంభించాలి

**భువనగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని, అందుకు అవసరమైన నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా వెంటనే అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారరం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో జీఎంపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ పథకం కొనసాగిస్తామని తమ మెనిఫెస్టోలో ప్రకటించి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినా అమలు చేయడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో మొదటి విడత 18655 యూనిట్లు పంపిణీ చేసింది. 15,390 మందికి రెండవ విడదత గొర్రెలు రావాల్సి ఉండగా 3134 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయగా కేవలం 2790 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారని, మిగిలిన 342 మంది తమ వంతు వాటాధనం రూ.43,750 చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేసి నెలలు తరబడిగా ఎదురు చూసి విసిగిపోయిన 236 మంది లబ్ధిదారులు తమ డిడిలను వాపసు తీసుకున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు డీడీలు వాపసు ఇచ్చే ఆఓలచన విరమించుకొని రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులను విడుదల చేసి నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని స్పష్టమైన హామీని ఇవ్వాలని, వృత్తి రీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెల మేకల పెంపకం దారులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.5వేలు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు మద్దెపురం బాల నర్సింహ్మా, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్, తెల్జూరి మల్లేష్, మన్నెబోయిన రాజలింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## నిబంధనల ప్రకారమే ధాన్యం రావాణా వాహన టెండర్లు

**ములుగు జిల్లా సివిల్ సప్లై డీఎం రాంపతి**

**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా 2024, 2025 ఖరీఫ్, రబీ సీజన్ కోసం ధాన్యం రవాణా వాహన టెండర్లలో నిబంధనలు అతిక్రమించలేదని ములుగు సివిల్ సప్లై డీఎం రాంపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12 వ, 13 వ తేదీలలో వార్త దినపత్రిలో ధాన్యం రవాణా వాహనాల టెండర్‌లలో గోల్ మాల్, కలెక్టర్ గారు ఇవిగో సాక్ష్యాలు అనే శీర్షికన వచ్చిన కథనాలపై ఆయన స్పందించి తన వివరణతో కూడిన ప్రకటన విడుదల చేశారు. టెండర్ నిబంధన 7 లో ఉండవలసిన వాహనాలు సరుకు రవాణ వాహనాలు, టెండర్ నిబంధలలో పబ్లిక్ క్యారియర్ మరియు అన్‌ఫిట్ వెహికిల్స్ మాత్రమే వాడకూడదని ఉందని, గూడ్స్ క్యారియర్ వెహికల్స్ ధాన్యం టెండర్లలో రవాణా కోసం ఉపయోగించవచ్చునని ఆయన తెలిపారు. కంటైనర్ వాహనాలు వాడకూడదని ఎక్కడ లేదని, కానీ ఆర్టికులేటెడ్ వాహనాలు, వేరే ట్రాన్స్ పోర్టు కి సంబంధించిన వాహనాలు చేపలు, పౌల్ట్రీ, సిమెంట్ ట్రాన్స్ పోర్టుకి వాడే వాహనాలు ధాన్యం టెండర్లలో వాడకూడదని మాత్రమే ఉందని అన్నారు. దీనికి సంబంధించి మేము జిల్లా రవాణ శాఖ అధికారి నుంచి టెండర్లలో దాఖలు చేసిన వాహనాలు సరుకు రవాణాకు సంబంధించిన నివేదిక తీసుకోవడం జరిగిందని అన్నారు. నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్ట్ అనే బిడ్డర్ నాగార్జున సిమెంట్ కంపెనీ వాహనాలు మరియు పీ అండ్ జీ ట్రాన్స్ పోర్టు వాహనాలకు సంబంధించిన పత్రాలు దాఖలు చేసారని పేర్కొన్నారు. అన్ని సెక్టార్ల టెండర్లు నిర్ణయించిన తేదీ ప్రకారం దాఖలు చేయడం జరిగిందని మరియు అందరి ముందు టెండర్లు తెరువడం జరిగిందని, దానికి సంబంధించిన రిజిష్టర్‌ను పెట్టడం జరిగిందని, టెండర్లలో పాల్గొన్న అన్నీ సెక్టార్ల లో పాల్గొన్న వారికి ఎవరికి కూడా మద్ధతు తెలుపలేదని, నిబంధనల ప్రకారమే టెండర్లు నిర్వహించామని డిఎం రాంపతి వివరించారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు ప్రభాతవార్త:**

శ్రీ గణనాధుని నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంకు శనివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కోఆప్షన్ మెంబర్ బింగి లతా, రవి, కొలుపుల హరినాథ్, చొల్లేటి ప్రకాష్, రాజేశ్వర్, బింగి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద కార్యక్రమం

**ఆలేరు ప్రభాతవార్త:**

శ్రీ గణనాధుని నవ రాత్రులలో వేడుకలు పురస్కరించుకొని శనివారం న్యూ మెగా సుభాష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎస్ఐ రజినీకార్, డాక్టర్ ప్రభాకర్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, భక్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయకుడిని ఈ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించినట్లయితే మనం చేసేటటువంటి కార్యక్రమాలలో గాని, పనులలో గాని ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ విఘ్నేశ్వరుడు ముందుంటాడని తెలియజేశారు. కావున వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన వారందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పూల శ్రవణ్, యూత్ ఉపాధ్యక్షుడు ఎర్ర ప్రశాంత్, పరుశ నాగరాజు, మొగిలిపాక కృష్ణ, బొడ్డు కిరణ్, లక్కకుల మహేష్, బొడ్డు భరత్, పూల కళ్యాణ్, అంబాల లక్ష్మికాంత్, మద్దెల రవి, బొమ్మకంటి శ్రీకాంత్, షేక్ మహమూద్, కటికల రాజు, ఇక్కుర్తి వినోద్, కామిటీకారి గోపి, పూల చంద్రకుమార్, కాసుల బబ్బి, కొలుపుల అభి, మాణిక్యాల ఈశ్వర్, టీంకు, బబ్బురి రాజేష్, మురళి, కంసాని వెంకటేష్, కంసాని చిన్న, బబ్లు, చింతల చింటూ, శంకర్, అనిల్, తుంగ వంశీ, తాళ్లపల్లి నిఖిల్, నరపోగు చందు, మున్నా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అటవీ పనులపై నిర్లక్ష్యం ఎందుకో...?





**10 రోజులు దాటినా కూలిన చెట్టు కూలినట్లే ఉండెను**
**మేడారం అడవుల అరణ్య రోధన ఎవరికీ పట్టదా**
**కార్యరూపం దాల్చని అధికారుల మాటలు**
**పత్తా లేకుండా పోయిన పరిశోధన బృంధాల సర్వే**
**మేం అంది చేస్తాం, ఇది చేస్తాం అనుడే తప్ప చేసిందేమీ లేదు**
**ఎవరు ముందకు వస్తే వాళ్ల మెడకు ఉచ్చు బిగుస్తుందో ..?**
**కోట్ల సంపదను తుపాను కొల్లగొట్టినా పట్టించుకోరా**

**మేడారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** అటవీ పనులపై నిర్లక్ష్యం చేయడం ఎందుకోనని జిల్లా ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలందరూ అటవీశాఖ ఉన్నతాధి కారులను ప్రశ్నిస్తున్నారు. అగస్టు చివరి వారంలో పెనుతుఫాను ప్రభావం మేడారం అడవులపై పెను ప్రభావం చూపింది. చెట్లన్నీ అతలా కుతలమై పెద్ద ప్రళయంగా మారింది. రోడ్డుకు 6. కి.మీటర్ల దూరం వరకు లక్షలాది చెట్లు విరిగి పడ్డాయి. పెద్దేగి,జిట్రేగి, మద్ది లక్షల రూపాయల ఖరీదు కలిగిన చెట్లను తుఫాను అతలాకుతలం చేసి నేలకూల్చింది. ఈ విషయంపై అ టవీశాఖ అధికారులంతా కదిలి వచ్చి అడవిని సందర్శించి పరిశీలించారు. దీనికి కారణం ఏమిటో తెలుసుకుంటామని అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మిగతా అధికారులు పరిశోధనా బృంధాలను తీసుకొచ్చి చెట్టు, పుట్ట అనకుండా సర్వే చేయించారు. తుఫాను బీభత్సం జరిగి నెల రోజులు దాటినా కూలిన చెట్లు కూలినట్లుగానే ఉన్నాయి. మేడారం అడవులు అరణ్య రోధనగానే ఉండగా, ఎవరికి పట్టింపు లేకుండా పోయింది. అధికారుల మాటలే కానీ అవి కార్యరూపం దాల్చలేదు. ఢిల్లీ నుండి 10 బృంధాలను తీసుకొచ్చి పరిశీలన చేయించారు. చెట్టూ, పుట్టా అనకుండా 6. కి. మీటర్ల వైశాల్యంతో కూడిన వందలాది ఎకరాల అడవిలో పరిశోధన చేసి వెళ్లి పోయారు. ఇప్పటి వరకు వారి పరిశోధన పత్తా లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల మాటలు నీటిపై మాలల్లా తప్ప నిజాలు లేవనే విమర్శలు వస్తున్నాయి. మేము అది చేయిస్తాం, ఇది చే యిస్తాం అన్నారే తప్ప ఇప్పటి వరకు ఏదీ చేసిన దాఖలాల్లేవు. ఏ పని కూడా కార్యరూపం దాల్చకుండా పోయాయి. ఎవరు ముందుకు వస్తే వారి మెడకు ఉచ్చు బిగుస్తుందోనని జంకుతున్నారు. కోట్లాది రూపాయల సంపదను తుఫాను కొల్లగొట్టినా సంబంధిత అధికారులకు సోయి లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి.

# గణపతి సన్నిధిలో వైభవంగా కుంకుమ పూజ

**నేడు గణనాధుల సన్నిధిలో మహా అన్నసంతర్పణం**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** పసర గ్రామంలో గణపతి నవరాత్రోత్స వాల్లో భాగంగా గణపతి ఉత్స వ కమిటీ యూత్ సభ్యులు ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం ఎనిమిదవ రోజు భాద్రపద శుద్ధ ఏకాదశి నాడు రామాలయ ప్రధాన అర్చకుడు డింగిరి రంగాచార్యులు గణపతి సన్నిధిలో భక్తులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడి సన్నిధిలో ఒకటవ రెండవ వార్డుల్లో ఉన్న మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు మాట్లాడుతూ, వినాయకుడిని పూజించి సత్తి పిండిని నైవేధ్యంగా పెట్టాలని, విఘ్నరాజు గణపతిగా సాక్షాత్కరించిన వినాయకుడు తన వక్రతుండాన్ని బాగా పెంచి ముల్లోకాలలో వ్యాపించిన మమతా సూరుడి విషవాయువులను పీల్చేశడని, విగ్నరాజు గణపతి ఉచ్చాస్వల, ప్రభావానికి మమతా సుర సర్పం కూడా తొండలోకి చొరబడిందని దానిని తన నడుము చుట్టూ చుట్టూ బంధించాడని గణపతి గట్టిగా, బిగించడంతో మమతా సర్పవు పొలుసులు నుగ్గా కాగా, కోరలు ఓడిపడి రక్త దారాలు కార జొచ్చాయని అన్నారు. అప్పుడు గణేశా! శరణు నీకు, సోదరులను ప్రాణభిక్ష పెట్టు అంటూ ప్రాదేయపడటంతో గణపతి కరుణించాడన్నారు. మమతా సుర నువ్వు నాకు వాహనమై నా పాదాల చెంత ఉంటావు అని పక్షపాత బుద్ధితో కూడిన మమకారం కూడా పాప కారణమే అని, పైగా ముక్తికి ప్రతి బంధకం అవుతుందని అలాంటి మమతను వీడి ధర్మబద్ధంగా ఉండటమే ఎనిమిదవ రోజు గణపతి పూజ అంతరార్థం అని మహిళలు, గణపతి సన్నిధిలో ఉన్న భక్తులకు అర్చకుడు డింగిరి రంగాచార్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.



అదేవిధంగా పసర జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల ఎదురుగా కౌండిన్య యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం సన్నిధిలో అన్నసంతర్పణం జరుగుచున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరు తున్నారు. ఒకటవ వార్డులో గణపతి ఉత్స వ కమిటి యూత్ ఆధ్వర్యం లో ఆదివారం ఉదయం పదకొండు గంటలకి మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యూత్ కమిటీ సభ్యులు కోరారు. రెండవ వార్డులో సింహ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సింహ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ఆదివారం మహా అన్న సంతర్పణాన్ని నిర్వహిస్తున్నా మని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## గోవిందరావుపేట మండల బిజెపి కన్వీనర్‌గా మార్క సతీష్ నియామకం

***గోవిందరావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :***

భారతీయ జనతాపార్టీ గోవిందరావుపేట మండలానికి చెందిన మార్క సతీష్‌ను బిజెపి కన్వీనర్‌గా నియమిస్తూ బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం శనివారం నాడు నియామక పత్రం అందజేశారు. మార్క సతీష్ నియమ పత్రాన్ని ఉద్దేశించి సిరికొండ బలరాం మాట్లాడుతూ ప్రస్తుతం భాజాపా దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలో పార్టీ బలపడేలా చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం కృషి చేయాలని మండలంలో పార్టీ బలపడేలా చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా అద్యక్షుడు సిరికొండ బలరాం తెలిపారు. మండల కన్వీనర్‌గా నియమితులైన మార్క సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బిజెపి మండల కన్వీనర్‌గా నియమించినందుకు భారతీయ జనతా పార్టీని, బలోపేతం చేయడానికి కృషి చేస్తానని నామీద ఎంతో సిరికొండ బలరాంకి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా ఎన్నికకు సహకరించిన నాయకులు మహబూబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, జాడి వెంకట్, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, రుద్రారపు సురేష్, చందా జ్యోతి కొత్త సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నామవరపు విజయలక్ష్మి, కర్ర సాంబశివరెడ్డి, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తేజరాజు, కృతజ్ఞతలు తెలియజేశారు.






## మంగపేటలో ఘనంగా వినాయక పూజలు

**విగ్రహాల వద్ద మహా అన్నధాన కార్యక్రమం**



**మంగపేట సెప్టెంబర్14, ప్రభాతవార్త** మంగపేట మండలంలో ఘనంగా గణపతి నవరాత్రులను కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం 8వ రోజు కావడంతో మంగపేట మండల కేంద్రంలోని టీచర్ కాలనీలో, కమలాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద , సీపీనగర్‌లో, టీడీపీ కాలనీ, రవినగర్ కాలనీలో మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ఉదయం నుండే ప్రత్యేక ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గనపతి నవరాత్రి ఉత్స వాలు ప్రారంభమవు తున్నాయంటేనే గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం ఏర్పడుతుంది. లక్షలాధి రూపాయలు చందాలు వసూళ్ళు చేసి గణపతి నవరాత్రులను అంగరంగ వైభవంగా చేస్తారు. గణపతి మండపాలను సర్వాంగ సుందరంగా విధ్యుత్ దీపాలతో అలంకరించారు. నిత్యం మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్న పిల్లలతో డాన్సు లు వేయించడం, అనేక కార్యక్రమాలు ఈ 9రోజులు చేసు_ంటారు. 8వ రోజు వనివారం మంగపేట మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని వినాయక మండపం వద్ద , కమలాపురంలోని అంబేధ్కర్ సెంటర్‌లో గణపతి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గుమ్మడి సోమయ్య ప్రారంభించారు. మంగపేటలోని అకినేపల్లి వెంకన్న ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిమ్మగడ్డ శ్రీనివాస్, మద్దెబోయిన రాజ్‌కుమార్, శ్రీరాం అశోక్, పినిపె చిన్ని, చుంచు దామోదర్, తెల్లు వెంకన్న, మెరుగు లక్ష్మణ్, రుద్రోజు వేణుమాధవాచారి, తురక శ్రీను, పిల్లలమర్రి నాగరాజు, శ్రీనివాస్ ఆది జగదీష్, తన్నీరు అణీల్, బర్ల సంజీవరెడ్డి, ఆల్ల సుధాకర్, నారాయణ, రామగోవిధం, పుల్లయ్య, తక్కళ్ళపల్లి బలరాం, మద్దెల నాగేశ్వర్‌రావు, మేడ ఆదినారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల ఎన్నికలు

<u>భువనగిరి ప్రభాతవార్త:</u>



పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరిలో శనివారం విద్యార్థుల కోసం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ నియమాల నిమిత్తం ఎన్నికలను అధికారులు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో హెడ్ బాయ్‌గా ప్రఫుల్ రెడ్డి, ప్రేమ్ రాజ్, హెడ్ గర్ల్‌గా సహస్ర హర్షిత, డిప్యూటీ హెడ్ బాయ్‌గా శివ సాయి రమణ, శ్రీకర్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా శ్రీనిధి, నేహాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ.. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యం అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ ఎన్నికల నిర్వహణలో కార్యకర్తలుగా వ్యవహరించి, ప్రక్రియను సాఫల్యంగా పూర్తి చేశారు.

# లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలి..

ఈ దేశమూల వాసులపైన వలస వాదుల దాడి అత్యంత హేయమైన చర్య...

ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి

ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహిళలతో భారీ ర్యాలీ...

ఆదివాసి మహిళలకు రక్షణ కల్పించాలంటు హోరెత్తిన నినాదాలు.




**ములుగు క్రైమ్ (వెంకటాపురం), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి జరిపిన నిందితుడిని కఠినంగా శిక్షించి, ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఇటీవల ఆదివాసీ మహిళపై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ వెంకటాపురం మండల కేంద్రంలో ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ వీర మహిళలు పూల మాలలు వేసి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మానవహారం నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఏఎస్సై రామచందర్ నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. షేక్ ముగ్దూంపైన కేసు నమోదు చేయాలని కోరారు. ఆదివాసీ గూడేలల్లో మహిళలకు రక్షణ కరువైందని, మహిళలపై దాడి జరిగిన వారం రోజజుల తర్వాత జైనూర్లో ఘర్షణ జరిగితే ప్రభుత్వం అమాయకులు అయిన ఆదివాసీల పైన కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ మహిళలపైన ఇలాంటి పైశాసిక ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ దేశ మూలవాసుల పైన ముప్పేట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి ఎటువంటి హాని చేయని ఆదివాసీల పైన దాడులు జరుగుతూ ఉండడం దురదృష్టకరం అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని చెంచు తెంగకు చెందిన ఆదివాసీ మహిళను వారం రోజుల పాటు హత్యాచారం చేసి ఆమె రహస్య ప్రదేశాలలో గాయాలు చేశారని అన్నారు. ఈశ్వరమ్మ పైన హత్యాచారం చేసి దాడులు చేసిన దోషుల జాడ లేదన్నారు. తొమ్మిది నెలల పాలనలో 1900 వందల కేసులు రాష్ట్రంలో నమోదు కావడం దిగ్భ్రాంతి గురి చేస్తోందన్నారు. ఈ దేశంలో జంతువులకు ఉన్న విలువ ఆదివాసీలకు లేదన్నారు. మహారాష్ట్రలోని నంద భాయి అనే బిల్లు తెగకు చెందిన ఆదివాసీ మహిళను గిరిజనేతరుడు హత్యాచారం చేసిన కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ దేశ మూల వాసులపైన దాడిచేస్తే సహించేది లేదని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ దేశానికి వలస వచ్చిన గిరిజనేతరులు మూల వాసుల పైన దాడులు చేయడం హేయమైన చర్య అని కోర్టు స్పష్టం చేసిందన్నారు. నేడు గిరిజన ప్రాంతాల్లోకి వచ్చిన వలస గిరిజనేతరుల కారణంగానే ఆదివాసీల ఉనికికి ప్రమాదం సంభవిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న అక్రమ వలస దారులను ప్రభుత్వం తక్షణమే పంపించాలి. షెడ్యూల్డు ప్రాంతాల్లో ఆదివాసీల మాన, ప్రాణాలకు ఎటువంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆదివాసీలపైన వలస గిరిజనేతరుల మూక దాడులు అనేకం జరిగే అవకాశం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్న వలస గిరిజనేతరుల నుండి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైనూరు ఘటనలో ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. దేశంలో ఇలాంటి ఘటనలు ఉన్నత వర్గాల వారికి జరిగితే బుద్ధి జీవులు,స్వచ్ఛంద సేవా సంస్థలు తీవ్రంగా ఖండించే వారని అన్నారు. ఆదివాసీ మహిళ కాబట్టే పైన తెల్పిన వర్గాల వారు స్పందిచలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో మణిపూర్ లాంటి ఘటనలు అనేకం జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మండలంలోని మహిళలు భారీగా పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మోడెం నాగరాజు, మడకం రవి, రాజేష్, మహేష్, యెట్టి ఝాన్సీ, నారాయణమ్మ, సురేందర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మహాత్మ జ్యోతిరావు బాపులే నర్సంపేట విద్యార్థులు



**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అండర్ 12,14 సంవత్సరాల బాలికల విభాగంలో నర్సంపేటలోని మహాత్మ జ్యోతిరావు బాపులే స్కూల్ విద్యార్థులు పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షిత,సహస్ర, నయానిక, అక్షర గోల్డ్ మెడల్ సాధించారు.షాట్‌పుట్ విభాగంలో రక్షిత, లేఖ సిల్వర్ మెడల్ సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విదార్థినీలు ఈనెల 18,19వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మంగా తెలిపారు.జిల్లాస్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ మంగా, పిఈటి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్ తెలిపారు. వరంగల్‌లోని ఓల్డ్ సిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు నైపుణ్యాన్ని కనబరిచినట్లు ఈ నెల 14 నుండి 16 వరకు నిర్మల్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో 10వ తరగతికి చెందిన జయంత్, సల్మాన్ 9వ తరగతికి చెందిన రాణి గౌతమిలు పాల్గొన్నట్లు జిల్లా బేస్ బాల్ సెక్రటరీ ముఖర్జీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# గూడూరులో మహా అన్నప్రసాద వితరణ

**గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
గూడూరులోని నెక్కొండ రోడ్డులో భగత్‌సింగ్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద శనివారం రాత్రి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలు, సునిత దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం చేపట్టిన ఈ అన్న ప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో స్థానికులు భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో శ్రీపాల్‌రెడ్డి, సాగర్‌లతో పాటు యూత్‌క్లబ్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



# గణేశుని కుంకుమార్చనలో పాల్గొన్న రావుల కార్ వెంకటేష్

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామం నందు కనకదుర్గ కాలనీ శ్రీ భక్త గజానన మండలి కమిటీ గనేష్‌ని నవరాత్రుల పూజా కార్యక్రమంలో భాగంగా కుటుంబ సమేతంగా హాజరైన పీఆర్‌టీయు-తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర జెఏసీ చైర్మన్ టీచర్స్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ రాహుల్ కార్ వెంకటేష్ కమిటీ నిర్వాహకులు నిర్వహించిన కుంకుమార్చన పూజా కార్యక్రమంలో ఆర్కే వెంకట్(జిమ్ము వెంకన్న హుజురాబాద్) దంపతులను వేద పండితులు ఆశీర్వచనాలతో ఆశీర్వదిస్తూ రాబోయే కాలంలో మీరు నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీలో చోటు సంపాదించుకోవాలని, పేద, బడుగు, బలహీన వర్గాలు అన్ని పార్టీల సమన్వయంతో తప్పకుండా మీరు శాసనమండలిలో కాలుమోపి అందరికీ సమన్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నారని సంబండవర్గాలు కోరుతున్నారని, గణేశుని ఆశీస్సులు మీకు తప్పకుండా తోడుంటాయని, గణేశుడు మీకు భారీ ఘనవిజయం సాధించి పెడతారని గ్రామ ప్రజలు, పెద్దలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొల్ల దేవేందర్ రెడ్డి దంపతులు(ముల్కనూరు డైరీ) బండ రణధీర్ రెడ్డి, రాజేశ్వరరావు, విగ్రహ దాతలు రాం బ్రహ్మచారి శిరీష దంపతులు, ఉపాధ్యాయ, ఉద్యోగ జేఏసీ సంఘం నేతలు బానోతు రాజు, పూదరి రమేష్ గౌడ్, బీటెక్ స్టూడెంట్స్ రావుల కార్ మహతి, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.



# ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత

**హసన్ పర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
వాతావరణంలో పెరిగిపోతున్న కాలుష్యం వలన ఓజోన్ పొరకు రంధ్రం పడి పెను ప్రమాదం పొంచి ఉందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత భూమండలంపై ఉన్న మన అందరిదీ అని ఆకుతోట శాంతారామ్ కర్ణ తెలిపారు. సెప్టెంబర్ 16 అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం పురస్కరించుకొని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూమండలంపై ఉన్న ప్రతి జీవికి రక్షణ కవచంలా ఉండే ఓజోన్ పొర ఫ్లోరోక్లోరో కార్బన్ వంటి విష పదార్థాల ద్వారా క్షీణిస్తుందని గుర్తు చేశారు. మానవ సహిత చేష్టల వలన అనేక రకాల కాలుష్యకాలు గాలిలో కలిసి ఓజోన్ పొరకు నష్టం కలిగిస్తున్నాయని, అందకు కారణమైన ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను పూర్తిగా నిషేదించుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులచే ఓజోన్ పొర రక్షణకై చేపట్టవలసిన అంశాలను క్రోడీకరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశాడు. ప్రతి విద్యార్థి తన విద్యార్థి దశ నుంచే ఓజోన్ పొర రక్షణకై చేపట్టవలసిన చర్యలను అవగాహన చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, నాగరాజు, అచ్యుత్ రెడ్డి, సంధ్య, సబిత, అరుణ, వెంకట్, పి.వెంకటేశ్వర్లు, రాధాకుమారి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యాన్ని చాటిన ఎస్ఐ

మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ మండపాల్లోని గణనాధుల వద్ద స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూ, ముస్లీం భాయి, భాయి అంటూ మత సామరస్యాన్ని చాటారు. శనివారం స్థానిక సీతారామచంద్ర స్వామివారి ఆలయ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఎస్ఐని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్ధీన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న గణపతి నిమజ్జన కార్యక్రమానాన్ని ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ నిర్వహణలో సిబ్బంది ఇష్టారాజ్యం



పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త


గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి, అక్రమాలకే కాదు నిర్లక్ష్యానికి కూడా అడ్డాగా మారుతోంది. ఏకంగా అధికారులే విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఎంత నిబద్ధతో విధులు నిర్వహిస్తున్నారో సిబ్బంది కూడా అదే తరహాలో ఇష్టారాజ్యంగా నడుచుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది. ఈ నేపథ్యంలో దేశాయిపేట సమీపంలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌లో పని చేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఫిల్టర్ బెడ్ లోపల ఆసక్తికరకర విషయాలు దర్శనమిచ్చాయి. మొత్తం మూడు షిఫ్టుల్లో సుమారు 24 మంది పని చేయాల్సి ఉన్నప్పటికీ ఆ సమయానికి 8 మంది విధుల్లో ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరే కనిపించారు. మిగతా ఆరుగురు ఎక్కడికి వెళ్లారో సమాధానం చెప్పేవారు కూడా లేరు. రిజిస్టర్‌లో సంతకాలు చేసి అంతా బయటకు వెళ్లిపోతున్నట్లు సమాచారం. సిబ్బందిపై ఇలాంటి విమర్శలు గతంలో కూడా వినిపించాయి. ఇందుకు కారణంగా అధికారుల పర్యవేక్షణ లోపం అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఓ ఫిల్టర్ బెడ్‌కు సంబంధించిన లాట్‌బుక్‌లో ఏఈ పేరిట 15వ తేదీ గల షీట్‌లోనమోదు చేసి ఉన్నట్లు సమాచారం. స్థానిక ప్రజలు వాపోతున్నట్లు మొత్తం ఫిల్టర్ బెడ్ నిర్వహణను బల్దియా అధికారులు నీటికొదిలేసినట్లు స్పష్టమవుతోంది.

# వరంగల్ వార్త

## గణేష్ ప్రతిమల నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

### నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని





పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు పురస్కరించుకుని వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గ పరిధిలోని పద్మాక్షి గుండం బంధం చెరువు ప్రాంతాల్లోని శనివారం క్షేత్రస్థాయిలో నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఏర్పాట్లు సమర్థవంతంగా చేసేలా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ పరిధిలోని ఇప్పటికే చాలా చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యానే సమాచారం ఉందని, కబ్జాలకు పాల్పడిన వారికి ఇప్పటికే నోటీసులు అందజేయడం జరిగిందని, కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటి వారైన సరే స్వచ్ఛందంగా తప్పుకోవాలని లేకుంటే నగరంలో ఐసిపి అధికారి సారథ్యంలో వాడ్రా తరహాలో చట్టం తీసుకు రావడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని అక్రమణకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, డిఈ సంతోష్ బాబు, తహసీల్దార్ బావ్‌సింగ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అనిల్, మాజీ కార్పొరేటర్లు అబూ బాకర్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అందరూ సహకరించాలి
### వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలో ఈనెల 16న గణేష్ నిమజ్జనం ఊరేగింపుతో పాటు మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు ఒకే రోజు వస్తుండడంతో వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాలతో సెంట్రల్ జోన్ డిసిపి షేక్‌సలీమా పర్యవేక్షణలో శనివారం ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, స్థానిక పెద్దలు అందరితో ఎల్‌బి నగర్‌లోని క్రిస్టల్ గార్డెన్‌లో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ ఒకేరోజు రెండు మతాల పండుగల వస్తుండడంతో రెండు వర్గాల మధ్య ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం మత పెద్దలని తమ పండుగ ఊరేగింపుని వాయిదా వేసుకోవాలని కోరగా దానికి ముస్లిం మత పెద్దలు అందరూ చర్చించుకుని వారి పండుగను ఊరేగింపుని ఈనెల 19న తేదీన జరుపుకోవడానికి అంగీకరించారు.

ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ ఉన్నందున అందరూ ఐక్యమత్యంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా వరంగల్ తూర్పు నియోజకవర్గ వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచాలని వినాయక నిమజ్జనానికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే మిలాద్ ఉన్ నబీ పండుగకు పోలీసుల సహకారం ఉంటుందని ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పుర్ఖాన్ మహమ్మద్ ఆయూబ్, ఎం.ఎ.సుబాన్, మాజీ కార్పొరేటర్ సాదిక్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ యాకూబ్ పాషా, ఫక్రుద్దీన్ బిడిఏజాజ్, ఖర్షీద్ సైపుద్దీన్, తదితర ప్రముఖ మత పెద్దలు అందరూ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సబ్‌డివిజన్ పోలీసు అధికారులు సిఐలు తుమ్మగోపి, మల్లయ్య, మచ్చా శివకుమార్, ఎస్ఐ వెంకన్నతో పాటు సిబ్బంది హాజరయ్యారు.

## పిఏసిఎస్‌లో 740 మంది రైతులకు రుణమాఫీ



### చైర్మన్ చల్లా లింగారెడ్డి వెల్లడి

**గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీలో భాగంగా గూడూరు పిఎసిఎస్ పరిధిలోని 740 మంది రైతులకు మూడు విడతల్లో రూ.4.59 కోట్లు పంట రుణ మాఫీ జరిగిందని ఆ పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి తెలిపారు. పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన డైరెక్టర్ల సమావేశానంతరం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పిఎసిఎస్‌లో మొత్తం 1240 మంది రైతులకు రూ.7.45 కోట్ల పంట రుణాలు ఇచ్చి ఉన్నామని అందులో రుణమాఫీకి 740 మంది రైతులకు అర్హత వచ్చిందని తెలిపారు. గతంలో చెన్నారావుపేట పిఎసిఎస్ పరిధిలో ఉన్న గుండెంగ, మదనాపురం, గాజులగట్టు గ్రామాలను కూడా ప్రస్తుతం గూడూరు పిఎసిఎస్ పరిధిలోకి తేవడం జరిగిందని, అయితే ఈ మూడు గ్రామాల రైతులకు తమ సొసైటీలో సభ్యత్వ వాటాధనం ఇంతవరకు లేదన్నారు. ఈ రైతులకు కూడా పంట రుణాలు ఇవ్వాలంటే పిఎసిఎస్‌కు అదనంగా రూ.2 కోట్లు అవసరం పడుతుందన్నారు. మొత్తంగా గూడూరు పిఎసిఎస్ పరిధిలో ఈ సారి పూర్తి స్థాయిలో రైతులకు పంట రుణాలు ఇవ్వాలంటే మొత్తం రూ.4 కోట్లు అవసరమని, అందుకొరకు ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్మన్‌ను కోరుతూ డైరెక్టర్ల సమావేశంలో తీర్మానించినట్లు లింగారెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించి అమలు చేసిన ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. డైరెక్టర్ల సమావేశంలో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు నలమాస యాకయ్య, కత్తి కృష్ణ, కందిక సంతోష, తవ్వల జయపాల్, ఎస్‌కె యాకుబ్‌పాషా, దొనికె యాకాంబ్రం పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## స్నేహితుడి వైద్యం కోసం ఆర్థికసాయం

**కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని ధనసరి గ్రామానికి చెందిన గోపాల వెంకటరెడ్డి గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన చిన్ననాటి స్నేహితులు ఆయనకు ఆర్థికసాయమందించారు. కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో 1994-95 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు వెంకటరెడ్డికి శనివారం రూ.40వేల ఆర్థికసాయమందించారు. స్నేహితుడికి చేయూతనివ్వాలనే లక్ష్యంతో ఒక పిలుపు ఇవ్వగానే 54 మంది స్పందించి తమ వంతు సహకారమందించారని క్లాస్‌మేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మదూరి దినేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడతపల్లి ప్రకాష్, బాణాల రఘు, ముంజ భిక్షపతి, కొండబోయిన శ్రీను, తాళ్లపల్లి విద్యాసాగర్, తోడేటి మల్లేష్‌యాదవ్, మంకు యాకుబ్‌రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు కోరారు. గూడూరులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. మండలంలోని 40 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో ఈ సంవత్సరం మొత్తం 143 గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నిత్యపూజలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారిగా ఉన్న సమాచారం. అయితే గూడూరు మండల కేంద్రంలోనే సుమారు 20 చోట్ల ఈ ఉత్సవాలు నిర్వహిస్తుండగా మండల వ్యాప్తంగా ఈనెల 16, 17 తేదీల్లో నిమజ్జన వేడుక నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. మండలంలో ఎక్కువశాతం గణేష్ విగ్రహాలను గూడూరు శివారులోని పాకాల వాగులో నిమజ్జనం చేసేందుకు తరలిస్తుంటారు. ఈక్రమంలో వాగు వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసే దిశగా పోలీసు అధికారులు శనివారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. నిమజ్జన వేడుక సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని డిఎస్పీ సూచించారు. నిమజ్జనం రోజు ఈతగాళ్లను వాగు వద్ద అందుబాటులో ఉంచాలని, అవసరమైన విధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ బాబురావు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.



# " సీజేఐటీ "లో అంబరాన్నంటిన గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

## - దేశ ప్రగతి యువత ఔన్నత్యంపై ఆధారపడి ఉంటుంది



జనగామ టౌన్, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) : జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాలలో 23వ గ్రాడ్యుయేషన్ డే సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ పీటర్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.నారాయణరెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థుల అందరిని ఈసందర్భంగా అభినందించారు. విద్యార్థులు వారి భవిష్యత్‌ను ప్రణాళికను సరిగా నిర్ణయించుకోవాలని, సమాజంతోపాటు ధీటుగా ప్రతీ అడుగును గమనించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న నరేన్‌రెడ్డి మాట్లాడుతూ యువత సమాజానికి వెన్నముక వంటి వారని, దేశ ప్రగతి విద్యార్థుల ఔన్నత్యంపై ఆధారపడి ఉంటుందని తెలియచేశారు. గౌరవ అతిథి ఫౌండర్ అండ్ సీఈవో అభిజిత్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉనికిని అన్నిరంగాలలో చాటుకోవాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతి, అభివృద్ధి నేడు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందుకు సరియైన పరిణామాలను ప్రమాణాలను ఎంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ రంగంలోను తమదైన ముద్రను వేసుకోవాలని, సమాజంలోగల సమస్యలకు పరిష్కారంగా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అతిథులు అందరూ ప్రతీ డిపార్ట్‌మెంట్ నుంచి టాపర్లుగా నిలిచిన విద్యార్థులు సివిల్- ఎం.శివరామకృష్ణ, ఎలక్ట్రికల్ -ఎండి.మజీద్, మెకానికల్-కె.జయంత్, ఎలక్ట్రానిక్స్-బి.స్వాతి, కంప్యూటర్స్-పి.ప్రియలను ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా అల్లంకి సన్యాసిరావు, కో-కన్వీనర్‌గా ఎండి.ఆజామ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పలు కమిటీ ఇన్‌చార్జిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బాలాజీనగర్‌లో వినాయక మిత్రబృందం కమిటీ ఆధ్వర్యంలో దీపోత్సవం

జనగామ టౌన్, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌లో వినాయక మిత్రబృందం కమిటీ ఆధ్వర్యంలో శనివారం దిపోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీలోని ప్రజలంతా కూడా భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దీపోత్సవం కార్యక్రమాన్ని శివలింగం, ఓం, స్వస్తిక్ ఆకారాలలో పూలను ప్రతిమలను అలంకరించి దీపాలు వెలిగించిన కాలనీ వాసులు దీపారాధన నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక మిత్రబృందంకమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామకు నర్సింగ్ కళాశాల మంజూరుపట్ల కృతజ్ఞతలు

### - డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ టౌన్, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడంపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ లకు జనగామ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హడావిడిగా కొన్ని మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను మంజూరు చేసి కనీస వసతులు, అధ్యాపకులు లేకుండా పేరుకు మాత్రమే మంజూరుచేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంతాకూడా పైన పటారం లోన లొటారం అన్నవిధంగా మన ఊర్లలో చెప్పుకునే విధంగా ఉండేది తప్ప వారు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఏమి కావాలో అవి ఖచ్చితంగా అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తూ ప్రజల మెప్పును పొందుతున్నారని, జనగామకు నర్సింగ్ కళాశాలను ఇచ్చినందుకు జనగామ జిల్లా ప్రజలందరి తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ కు ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలియచేశారు.

## బీజేపీ సభ్యత్వాలను నమోదు చేయాలి

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి

పాలకుర్తి, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీహాల్‌లో బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి సహా ఇన్‌చార్జిలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కేంద్రపార్టీ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్క మండల నాయకులు, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా సభ్యత్వాన్ని నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు మండల ఇన్‌చార్జి సుకన్య కోటేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి కర్నల నిరంజన్, జిల్లానాయకులు కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి ఐరేని రామారావు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాణ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, పబ్బ సంతోష్, శ్రీనివాస్, శంకర్, అమరేందర్, వెంకన్న, యాదగిరి, లకావత్‌రవి, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## గణపయ్య సన్నిధిలో మహా అన్నప్రసాద వితరణ

పాలకుర్తి, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపం వద్ద అంబేద్కర్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనప్రసాద దాతలు రామగిరి స్రవంతి-నాగరాజు, సలేంద్ర రమ-సోమన్న దంపతులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఐదువందల మంది భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ముందుగా అర్చకులు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడవెల్లి ప్రభంజన్, ఉపాధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్, ఉత్సవ కమిటీ సభ్యులు ఎడవల్లి కృష్ణ, ఎడవెల్లిరమేష్, ఎడవెల్లి టైలర్ యాకయ్య, ఎడవెల్లి యాకయ్య, జలగం నరేష్, గడపురం శ్రీనివాస్, ఏనుగుతల అశోక్, ఎలుమకంటి సతీష్; సందీప్, దిల్లు పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా హిందీభాషా దినోత్సవం

బాలసముద్రం, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



వరంగల్ హంటర్ రోడ్డులోని ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక గురుకులంలో శనివారం హిందీభాషా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సల్ల శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థినులకు హిందీభాషా ఆవశ్యకత, వివిధ వృత్తుల్లోరాణించాలంటే ప్రపంచంలో ఎక్కడైనా ఎంతో ఉపయోగపడుతుందని తెలియచేశారు. అలాగే పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎన్నో భాషలు యాసలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వంతోకలిసి గొప్ప సంస్కృతి మనది అనితెలిపారు. ప్రపంచంలో చాలా దేశాలలోహిందీ భాషా మాట్లాడుతున్నారని, మహాత్మాగాంధీ కూడా దేశంలో ఐక్యత తీసుకరావడానికి హిందీభాషను ఎక్కువగా మాట్లాడేవారని, హిందీ భాషను లాంగ్వేజేస్ ఆఫ్ యూనిట్‌గా ప్రస్తావిస్తారని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి హిందీపట్ల మక్కువ పెంచుకొని హిందీ మాట్లాడడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈసందర్భంగా విద్యార్థినీలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పబ్బుతు రెడ్డి స్వరూప రాని, దోమలపల్లి ఇందిర, కుందారపు సాధన, అడ్లూరి దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ యూనివర్శిటీకి ఐలమ్మ పేరుపెట్టడం చారిత్రాత్మకం

పాలకుర్తి, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



హైదరాబాద్‌లో గల కోఠిలో ఉన్న మహిళా యూనివర్శిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరును పెడుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం ఎదుట సీఎం చిత్రపటానికి ఐలమ్మ వారసులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సోమనాథ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ మాట్లాడుతూభూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన చాకలి ఐలమ్మ పేరు మహిళా యూనివర్శిటీకి రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం హర్షించదగిన విషయమని అన్నారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మాజీ సర్పంచ్‌లు చిట్యాల రామచంద్రం, వీరమనేని యాకంతరావు, బుర్కా కుమార్, డాక్టర్ జీవై.సోమయ్య, మాదరాజు యాకయ్య, బండి కొండయ్య, చిట్యాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటుచేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :



నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన తండాలలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడ్య అనిల్‌చౌహాన్ కోరారు. మండలంలో దాదాపుగా 40కి పైగా గిరిజన గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వెంటనే ప్రతీ తండాలో హెల్త్‌క్యాంపుల ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల భారి నుంచి కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని, కొన్నితండాలకు అంబులెన్స్ వెళ్లడానికి కూడా రోడ్లు సరిగా లేక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని, దేవరుప్పుల మండలకేంద్రంలో కూడా 22గిరిజన గ్రామపంచాయతీలు, కొడకండ్ల మండలంలో 20కిపైగా గ్రామపంచాయతీలు ఉన్నాయని, తక్షణమే హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# 17న జిల్లా వైద్యశాల,మెడికల్ కళాశాల ప్రారంభోత్సం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి వైద్య కళాశాల ఈనెల 17న ప్రారంభం కానుందాన్ని ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామెదర రాజనర్సింహా మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నారని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తెలియజేశారు. శుక్రవారం నిర్మాణం పూర్తయిన ఆసుపత్రి కళాశాల భవనాలను జిల్లా కలెక్టర్ సత్యశారద దేవితో కలిసి నర్సంపేట శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ 50మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా వరకరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని భవన నిర్మాణాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి కొనసాగుతుందని 8 నూతన కళాశాలలు వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, ఆర్డీవో కృష్ణవేణి, డీసీపీ రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ట్రాన్స్ కో ఎస్ఇ మధుసూదన్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జడ్పీసీఈవో రాంరెడ్డి తదితర జిల్లా అధికారులతో పాటు పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ హిందీ భాషా దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మనిషి మనసులో భావాన్ని ఎదుటి వారికి వ్యక్తం చేసే అద్భుతమైన ప్రక్రియ భావ, భాషాజ్ఞానం ఎంతగా నేర్చుకుంటే తన భావాన్ని అంత సరళంగా, సూటిగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని హిందీ ఏక్ మధుర్ భాషా హై జరూర్ సీక్నా హై అని అన్నారు. భారత దేశంలోనే ప్రపంచంలోని అనేక దేశాలు హిందీని మాట్లాడుతాయి. అలాంటి హిందీలో ప్రతి ఒక్కరూ సరైనా భాషా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారుజాతీయ హిందీ భాషా దినోత్సవ సందర్భంగా లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. విద్యార్థిదశలో మాతృభాషతో పాటు వీలైనన్ని ఎక్కువ భాషలు నేర్చుకోవాలని సూచించారు. ఏ దేశానికి వెళ్లినా, ఏ ఉద్యోగం చేసినా ఎదుటి వ్యక్తి ఏ భాషవారో తెలుసుకొని మనం ఆ భాషలో మాట్లాడినప్పుడు మనపట్ల విశ్వాసం కలుగుతుందని ఆప్యాయత ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపన్యాస, వ్యాసరచన, స్వీయ కవితా పఠన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, తబస్సుమ్, ఎన్ సునీత మరియు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో వార్డులో వైభవముగా కుంకుమార్చన

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో గల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో భాగంగా 8వ రోజు గణపతికి శక్తి శ్రద్దలతో కుంకుమార్చన నిర్వహించారు. వార్డులోని మహిళలు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్. పోచమ్మయూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మాట్లాడుతూ సకల జనులు సౌభాగ్యంతో సుఖ సంతోషాలతో జీవించాలని అష్ట ఐశ్వర్యాలు ఆ సిద్ది గణపతిని వేడుకొని పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో తాళ్లపల్లి కళ్యాణి, నాగిశెట్టి ప్రణీత, ఎదురబోయిన మౌనిక, అదర్సండె రమాదేవి, పద్మజ, సుమతి, సంపూర్ణ, మానస, రాజకళ, వెన్నెల, సుమ, కోటేశ్వరి, మౌనిక, సరోజన, వసంత, కోకిల, మాధవి, పద్మ మరియు వార్డులోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణ మండపంలో మహా అన్నదాన కార్యక్రమం

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవముల సందర్భంగా శనివారం కీ.శే. శింగిరికొండ రామాంజనేయులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులచే మహా అన్నదాన కార్యక్రమము వాసవి కళ్యాణ మండపం నందు నిర్వహించారు. అన్నదాన సమర్పకులు శింగిరికొండ అండాలమ్మ శింగిరికొండ మాధవశంకర్ రజిని, శింగిరికొండ మాధవశంకర్ రజిని, శింగిరికొండ రామ్‌రాజ్ అరుణ, శింగిరికొండ సతీష్ సుష్మ, శింగిరికొండ అశోక మానస, దాసు సుజాత శివకుమార్, కలకోట ఫణికుమార్ శీతల్‌ల కుటుంబ సభ్యులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు గణనాథునికి 108 ప్రసాదాల వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నర్సంపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి, పట్టణ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి మెపా ఆర్థిక సహాయం

దుగ్గొండి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నైనబోయిన కృష్ణమూర్తి ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని భార్య కవిత, కూతురు నాగేశ్వరిలకు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించి ఓదార్చారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కోసం చేయి కలిపి హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు. నిరుపేదల కోసం మేపా ఎప్పటికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ముదిరాజ్ బిడ్డకు ఆపద వచ్చినా నావంతు సహాయ సహకారాలు అందిస్తామని సిద్దిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ పెసరు రాజు ముదిరాజ్ అన్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, వరంగల్ జిల్లా కార్యదర్శి పెండ్యాల కృష్ణ, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్‌ముదిరాజ్, పెసరు రాజు, శ్రీనివాస్, బైరి యాదగిరి, ఇప్ప నాయుడు, కొయ బాలకృష్ణ, మండల అధ్యక్షుడు చొప్పరి శోభన్, నైనబోయిన రవి, తాళ్ల సారయ్య, శేషు, ఒరుగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లలిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలో నూతనంగా అన్ని రకాల వైద్య సదుపాయాలతో నిర్మించిన లలిత మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, నర్సంపేట నియోజకవర్గంలో మంచి గుర్తింపును పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్తి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండల వ్యవసాయ అధికారి టి. కృష్ణ కుమార్ శనివారం మండలంలోని మహేశ్వరం మరియు మధన్నపేట గ్రామాలలో ప్రత్తి పంటను పరిశీలించారు. ఈ మధ్య కురిసిన అధిక వర్షాలకు ప్రత్తి పంటలో తేమ ఎక్కువగా ఉండటం వలన కుళ్ళు రోగాలు ఆశించే అవకాశం ఉండటం వలన రైతులు 19.19.19 లేదా 13.0.45 5గ్రా మరియు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఎలా చేయటం ద్వారా కుళ్ళు సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, శ్యామ్, రైతులు భాస్కర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి యూత్ ఆధ్వర్యంలో మహాన్నదానం

ఖానాపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పోచమ్మ కూడలి ప్రాంతం వద్ద పోచమ్మతల్లి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో తోటకూరి కిషన్ మహాన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ రఘుపతి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యమని అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని ఈ అన్నదాన కార్యక్రమాన్ని దాతయిన తోటకూరి కిషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోచమ్మ యూత్ సభ్యులను వీరు అభినందించారు. నిమ్మజన సమయంలో యువకులందరు ఎలాంటి తొందర పాటు లేకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.

## సెల్‌ఫోన్‌లను యువకులకు అప్పగించిన పోలీసులు

రేగొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త




సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న యువకులకు పోలీసులు ఫోన్‌లను అందజేశారు. పోలీస్‌స్టేషన్ పరిధి గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకోగా వారికి స్థానిక ఎస్సై ఎన్.సందీప్ కుమార్ ఆధ్వర్యంలో టెక్నికల్ సిబ్బంది ఫోన్‌లు అప్పగించినట్లు ఏఎస్ఐ రవీందర్ రెడ్డి తెలిపారు. గతంలో కూడా రేగొండ పోలీస్ స్టేష్ సిబ్బంది సహకారంతో వివిధ సందర్భాలలో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్‌లను అందజేసినట్లు పోలీసులు తెలిపారు. గత కొద్దిరోజుల క్రితం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఒకరు. బాగిర్తిపేటకు చెందిన ఒకరు వేరువురు సందర్భాలలో తమపని ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ ఫోర్టల్‌లో నమోదు చేసి అట్టి మొబైల్‌లను దొరకబట్టి తిరిగి బాధితులకు అప్పగించారు. ఈసందర్భంగా ఎస్సై ఎన్.సందీప్ కుమార్ మాట్లాడుతూ..మండలంలో ఎవరైనా ఫోన్‌పోతే అధైర్యపడవద్దు అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇస్తే తిరిగి దొరకబట్టి ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్ నల్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు తిరుపతి, అవినాష్‌కు సెల్‌ఫోన్‌లను అందజేశారు.

## నేడు బిఆర్ఎస్ నాయకులు బండం లక్ష్మారెడ్డి విగ్రహావిష్కరణ

మహాదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండం లక్ష్మారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పుట్ట లింగమ్మ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మహదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస రావు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున బిర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఈనెల 15నుంచి దూరవిద్య ఎంఎస్సీ ఫైనల్ తరగతులు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

కేయూ దూరవిద్యకేంద్రం అందిస్తున్న పీజీ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, బాటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సుల ద్వితీయ సంవత్సరం ఇయర్ వైజ్ 2023-24విద్యార్థుల కాంట్రాక్టు తరగతులు ఈనెల 15వ తేదీ నుంచి మొదలవుతాయని కేయూ దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వల్లూరి రామచంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ బట్టి వెంకట గోపీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులంతా ఈనెల 15న ఉదయం 10గంటలకు గణిత శాస్త్రం విభాగం సెమినార్‌హాల్ వద్దకు రావాలని కోరారు. ఈ అవకాశం వినియోగించుకొని విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని వారుపేర్కొన్నారు.

## గాంధీనగర్ వినాయకుడి వద్ద అన్నదానం

హసన్ పర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి గాంధీ నగర్ వినాయకుడి మంటపంలో శనివారం పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు శనివారం ఉదయం మహిళలతో కుంకు అర్చన పూజ నిర్వహించి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి తోడ్పాటు అందించిన దాతలందరిని పూజా కార్యక్రమానికి ఆహ్వానించి, వినాయకుడి కృపను కలిగే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి 66వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పావిశెట్టి శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు దీకొండ బిక్షపతి కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు, మహా అన్నదాన కార్యక్రమానికి చేయూతనందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, మీడియా పాయింట్ అధ్యక్షుడు సదానందం, నిర్వాహకులు ఆరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీనివాస్, చెన్నూరి శ్రీకాంత్, ఎలిగేటి వెంకటేశ్వర్లు, అరెల్లి నాగరాజు, పోరండ్ల శ్రీకాంత్, కుంభకార్ అరవింద్, సాయి, సాయి కృష్ణ, నల్ల కిరణ్, ఓం ప్రకాష్, రాహుల్, సాయి చరణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### - సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్

గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:



అన్ని దానాలలో అన్నదానం గొప్పదని, అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అంతేకాక అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. గణపయ్య నవరాత్రులలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల మండపాలలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఈసందర్భంగా ఆయన సూచించారు. అనంతరం జీవంచిపల్లిలో ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో ప్రతియేటా వినాయక విగ్రహం ఏర్పాటు చేసి నిష్ఠగా పూజలు నిర్వహించి మహా అన్నదానం నిర్వహించడం పరిపాటి అందులో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని కమిటి సభ్యులతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, సొసైటి డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాము, నాయకులు సంజీవరెడ్డి, అశోక్, మోహన్, కమిటి సభ్యులు, భక్తులు జింకరవి, మండారాజేందర్, తదితరులున్నారు.

## ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి వామపక్షాల ఉద్యమాలకు తీరని లోటని వామపక్షాలు జీర్ణించుకోలేని సంఘటన అని సిపిఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు తోడేటి కొమరయ్య అన్నారు. వృద్దాప్యం మీదపడటంతో కదలలేని స్థితిలో ఉండికూడ శనివారం ఆయన స్వగృహంలో సీతారాంఏచూరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశరక్షణలో వామపక్షాల భావజాలం వ్యాపింప జేయడంలో, ప్రజా ఉద్యమాలు నిర్వహించి చట్టసభల్లో ప్రజాగొంతుకగా నిలిచిన మహనీయులు అనిఅన్నారు. విద్యార్థిదశ నుండియే వామపక్ష భావజాలంతో రాజకీయాల్లోకి రావడం, పార్టి సిద్ధాంతాలను కాపాడుతు, వాటికి కట్టుబడి ఉండి నమ్మిన సిద్ధాంతం కొరకు అహర్నిషలు శ్రమించి అలుపెరగని పోరాటాలు చేసిన యోధుడని, తుదిశ్వాసవరకు ఎర్రజెండాలోనే ప్రజాసేవలకు అంకితమయ్యారని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు.

## జ్యోతినగర్ కాలనీలో కుంకుమార్చన పూజ

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని జ్యోతినగర్ పేస్-2 కాలనీలో ఓం వినాయక కమిటీ ఆధ్వర్యంలో శనివారం గణేష్ మండపంవద్ద కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కాలనీ మహిళా భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిలలు సుచరిత, అరుణ, హైమ, విజయ, ఉమ, కవిత, వనజ, రజిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త



పేద నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 18,98,500 విలువ కలిగిన చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవాలనే రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి ఆదుకోవటం జరుగుతుందన్నారు. ఖరీదైన చికిత్స చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. అనంతరం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం ఆవరణలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదానంను నిర్వహించారు.

## జయశంకర్ కాలనీలో మహా అన్నదానం

భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో హాజరై శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఐ నరేష్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మండల రవీందర్‌రెడ్డి కమిటీ అధ్యక్షులు వీరమనేని సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి సదాశివరెడ్డి, విగ్రహదాత నల్లబెల్లి రమేష్, మండపదాత నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి సహద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పసునూటి నరేష్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా తోటి సెక్యూరిటీ గార్డులు తమకు తోచినంత సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు. ఏరియాలో పనిచేస్తున్న ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది తమ విరాళాలను సేకరించగా వచ్చిన మొత్తం రూ. 43100ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## కుమారునికి తలకొరివి పెట్టిన తల్లి

<u>కురవి, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>



మండలకేంద్రానికి చెందిన జంగాల సతీష్(35) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో వెళ్లడంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. దీంతో తల్లి జంగాల చంద్రకళ తలకొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తిచేశారు. తనకు తలకొరవి పెట్టాల్సిన కొడుకు మృతిచెందడంతో కొడుక్కి తలకొరివి పెట్టాల్సిన దీనస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందరితో కలసిమెలసి ఉండే సంతోష్ మృతిచెందడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ అంతిమయాత్రలో ఆర్యవైశ్యులు శ్రీరామ్ నవీన్, ఓంప్రకాష్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మేధావి సీతారాం ఏచూరి

### -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్

<u>మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>



తాడిత పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడిన దేశం గర్వించదగ్గ మేధావి సీతారాం ఏచూరి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం స్థానిక ప్రజాసంఘం భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు, కష్టజీవుల సమస్యలపై సీతారాం ఏచూరి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఏచూరి మరణించాక కూడా వారి భౌతికకాయాన్ని విద్యార్థుల పరిశోధనకు అప్పగించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఢిల్లీలో పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను కాపాడారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పెద్దఎత్తున ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, బిందు, సంపూర్ణ, మల్లయ్య, సుధాకర్, కృష్ణవేణి, సైదులు, శ్రీను, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

<u>మహబూబాబాద్, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>



జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ టీం, వైద్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని స్థానిక ఎన్‌టిఆర్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌ను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ప్రారంభించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన పోలీస్ జట్టు నిర్ణిత 15ఓవర్లకు 5వికోట్లు కోల్పోయి 125పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు నిర్ణిత 15ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేయడంతో పోలీస్ జట్టు విజయం సాదించింది.

## వెంకట్రాములు మృతి బాధాకరం

### -సేవాలాల్‌సేన మహిళావిభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మాబాయి

<u>మహబూబాబాద్, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>



మున్సిపాలిటి పరిధిలోని ఏటిగడ్డతండాకు చెందిన బానోతు వెంకట్రాములు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సేవాలాల్ సేన మహిళావిభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకట్రాములు మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. కుటుంబ యజమాని మరణిస్తే ఆ బాధ వర్ణణాతీతం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. ఆమె వెంట సేవాలాల్ సేన నాయకురాళ్లు మాజీ వార్డు కౌన్సిలర్ భూక్య లక్ష్మి, గుగులోతు దేవి, అనసూర్య, రాంబాబు, సీతారాములు తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## చిన్నపిల్లల విద్యకు పునాది 'అంగన్వాడికేంద్రం'

### -ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత

<u>మరిపెడ, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>



చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యకు పునాదులగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. శనివారం మండలంలోని తాళ్ల ఊకల్ సెక్టార్ పరిధిలో వెంకంపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణమాసంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నపిల్లలు పౌషికరమైన ఆహారాన్ని తీసుకోవాలని లేనిపక్షంలో రక్తహీనత వ్యాదులకు గురికావాల్సి వస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పప్పు, ఆకుకూరలు, గ్రుడ్లు, పాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి గర్భిణీ అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సంతూల్య ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు ఆట వస్తువులు, పాటలతో పాటు బాల్య జీవితంలో విద్యను అభ్యసిస్తున్న కేంద్రాలుగా అంగన్వాడిలే ముందున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తప్పెట్ల స్వర్ణ, రోజా, విజయలక్ష్మి, రేణుక, సవిత, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట యోధుడు సీతారాం ఏచూరి

### -సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు

<u>కురవి, సెప్టెంబర్14, (ప్రభాతవార్త):</u>

పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి, నిరంతర పోరాట యోధుడు సీతారాం ఏచూరి అని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. సిపియం ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల మరణించిన నేపథ్యంలో శనివారం సిపియం నాయకులు ఆమెడ నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన సీతారాం ఏచూరి చదువుకునే రోజుల్లో దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నిరంకుశ పాలనకు వ్యతిరకంగా విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపట్టాడన్నారు. నేటికాలంలో ఉపాధిహామి పథకాన్ని, అటవీహక్కుల చట్టాన్ని సమాచార హక్కు చట్టాన్ని తీసుకరావడంలో ప్రధానపాత్ర పోషించాలని తెలిపారు. తన జీవితాంతం ప్రజా ఉద్యమాలకు, ప్రజల కోసమే నిరంతరం పోరాడేవాడన్నారు. అలాగే తన మరణాంతరం తన భౌతికకాయం మూడవిశ్వాసాలలో అగ్నికి కణనం కావోద్దని మట్టిలో పూడ్చిపెట్టవద్దని వైద్య విద్యార్థులకు పరిశోధనల కోసం ఇవ్వాలని కోరుకున్న మానవతావాది సీతారం ఏచూరి అని కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరోజ, వినోద, మల్లమ్మ, నాగమణి, అరుణ, నాగమ్మ, రాము, ఉప్పలమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మెగా ఉచితవైద్య శిభిరానికి విశేష స్పందన

<u>గార్ల, సెప్టెంబర్13 (ప్రభాతవార్త):</u>

అనుభవజ్ఞులైన వైద్యులచేత చికిత్స, ఉచితపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణితో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అనుభవజ్ఞులైన వైద్యుల చేత శనివారం నిర్వహించిన మెగా ఉచితవైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. టెరడట జనహిత సేవాట్రస్ట్, శ్రీసత్యలయన్స్ కంటి ఆసుపత్రి, సుశృత ఫౌండేషన్, ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో నిర్వహించిన వైద్యశిభిరాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములు ముఖ్య అతిధులుగా పాల్గొని వైద్యులు, ఫౌండేషన్ సభ్యులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సీజనల్ వ్యాధులు, జ్వరాలతో బాధపడుతున్న దృష్ట్యా వీటితో పాటు అనుభవజ్ఞులైన వైద్యులు జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పిడియాట్రిక్, డెంటల్, కంటి, ఆయూష్ వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్యం అందించడం అభినందనీయమన్నారు.



ఈసందర్భంగా నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతు 650మందికి పైగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని సంబందిత వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. జనరల్ ఫిజిషియన్, ఎంఎస్ సర్జికల్, పిడియాట్రిక్, డెంటల్, కంటి, చర్మ, ఆరోథపెడిక్, ఆయూష్, మహిళల, పిల్లల, సుఖవ్యాధుల వైద్యనిపుణులు వైద్యం అందించడమే కాక శ్రీసత్య లయన్స్ కంటి ఆసుపత్రి వారి నుండి అనుభవజ్ఞం గల వైద్యులు కంటిపరీక్షలు నిర్వహించారని తెలిపారు. మెగా ఉచిత వైద్యశిభిరంను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీసత్యలయన్ కంటి ఆసుపత్రి, స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో టిబి ఉన్న రోగులకు, ప్రత్యేకంగా న్యూట్రీషియన్ కిట్స్, ఎడతెరిపి లేకుండా ఇటీవల కురిసిన వర్షాల వరదలకు ఇబ్బందులు పడుతున్న 250 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎన్. జీనత్‌కుమార్, వైద్యులు డాక్టర్ రోయూర్ సురేష్, డాక్టర్ ధరావత్ రెడ్డినాయక్, సుశ్రిత ఫౌండేషన్ డాక్టర్ రవీందర్, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ కరుణాకర్, పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, టెరాడేటా గణేష్, జనహిత చారిట్రబుల్ ట్రస్ట్ ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కిరణ్, స్థానిక సిహెచ్‌సి వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, నర్సులు, మండల నాయకులు భూక్య నాగేశ్వరరావు, కందునూరి శ్రీనివాస్, తదితరులున్నారు.

# పాఠశాల ఆవరణా..! లేక డప్పింగ్ యార్డునా..?

ఇనుగుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను పట్టించుకునే వారు లేకపోవడంతో సాయిత్రం ఐతే మందు బాబులకు అడ్డగా మారి సీసలతో నిండుతుండగా, మరోపక్క పాఠశాల ఆవరణలో బర్లను కట్టెయ్యడంతో బర్లకొట్టంగా మారి బర్ల పేడ, మూత్రంతో బురుధ మయంగా మారి, చెత్తచెదారంతో డప్పింగ్ యార్డును తలదన్నే రీతితో దర్శనమిస్తుందని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా గ్రామపంచాయతీ అధికారులకు



గ్రామంలో పరిశుభ్రతపై పట్టింపేదని ప్రజలు

ప్రశ్నిస్తున్నారు. విద్యా బుద్దులు నేర్చుకోవాల్సిన చిన్నారులకు సీసాలు, చెత్తచెదారంతో ఈగలు, దోమల వలన విషజ్వరాలు వచ్చే ప్రమాధం ఉందని ఇప్పటికైన అధికారులు పట్టించుకుని పాఠశాలను దేవాలయంగా ఉంచాలని, ఇలా కాదని అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ పనులను పర్యవేక్షించిన సిఈ

చిన్నగూడూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త



మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ పనుల పునరుద్దరణ పనులను శనివారం వరంగల్ సి.ఈ కిషన్, మహబూబాబాద్ ఎస్.ఈ నరేష్, తొర్రూరు విద్యుత్ డి.ఈ మధుసూదన్‌లతో కలిసి విద్యుత్ పునరుద్దరణ పనులను పర్యవేక్షించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కొట్టుకపోయిన 33కెవి చిన్నగూడూరు విద్యుత్ లైన్‌ను ఈ రోజు పునరుద్దరించడం జరిగిందని అంతేగాకుండా మన్నెగూడ గ్రామానికి రైతుల కోసం త్రీఫేస్ కరెంట్‌ను పునరుద్దరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు విద్యుత్ పునరుద్దరణ పనిలో భాగంగా 200విద్యుత్ స్థంభాలు వేసి 18ట్రాన్స్ ఫార్మర్‌లను సరిచేయడం జరిగిందన్నారు. వినియోగదారులు, రైతులతో సమావేశమై మిగతా పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈ నవ్య, సబ్ ఇంజనీర్ నిహాల్, ఇతర విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

తొర్రూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అన్నదానం మహాదానం అని అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం గొప్పదని సిద్ధి వినాయక యూత్ ప్రతినిధులు నిమ్మల శేఖర్, గజ్జల వినోద్ రెడ్డి, సోమహరిప్రసాద్ లు అన్నారు. శుక్రవారం రాత్రి తొర్రూరు డివిజన్ కేంద్రంలోని 9వ వార్డులో సిద్ది వినాయక యూత్ ఆధ్వర్యంలో భువనేశ్వరి ప్రాపర్టీస్ సీఈవో రెడ్డి ఆనంద స్వామి భవాని దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన మహాఅన్న ఆనదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో భగత్ నగర్‌లో గత 15సంవత్సరాల నుండి వినయక ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నాదాన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు చెకిలేలా మణిరాజ్, జాటోత్ సాయికృష్ణ రాజు, జర్నలిస్టులు సీనియర్ రిపోర్టర్ సదాశివరావు ఎండి అమీర్, కిషన్ రావు, కర్ర అశోక్ రెడ్డి, కొమ్ము దేవేందర్ యూత్ సభ్యులు నాగేష్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కృష్ణ, రాకేష్, రహుల్, గజ్జల జెశ్వంత్ రెడ్డి, గజ్జల జయంత్ రెడ్డి, జయరాజ్, ప్రవళిక, కన్నయ్య, రాజవర్ధన్, హర్షిత, హర్షవర్ధన్, రాజ్‌కమల్, మనోజ్, చింటు, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలి : డిఈఓ

తొర్రూరు, సెప్టెంబర్ 14



తొర్రూరు, కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని డిఈఓ రాజేశ్వర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. స్టాక్ రూమ్ లోని కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని డీఈఓ సూచించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన బడి బయటి ఆడపిల్లలు ఉన్నతంగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కస్తూర్బాలో ఆత్మ రక్షణ విద్య అందిస్తున్నామని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందేలా కుట్లు, అల్లికలతో పాటు ఇతర అంశాలను నేర్పిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందించడంతోపాటు మెనూతో కూడిన భోజనం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏసీజీ మందుల శ్రీరాములు, పాఠశాల ఎస్ఓ బి.శైలజ, ఎంఆర్‌సి ప్రతినిధి వెల్తూరి మల్లేశం, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం

గార్ల, సెప్టెంబర్14 ప్రభాతవార్త:



గణపతి నవరాత్రుల సందర్భంగా స్థానిక జండాబజార్‌లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీరాంయాదవ్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి విగ్రహం ఏర్పాటు చేసి మండపంలో నిత్యం నిష్టగా పూజలు నిర్వహిస్తు శనివారం మహాఅన్నదానాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీరాంయాదవ్ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గండా వెంకటరెడ్డి, తదితర నాయకులతో కలిసి తొలుత మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వారితో కలిసి అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అన్నదానం అన్నిదానాల్లోకి గొప్పదని అన్నదానం నిర్వహించడం, సద్వినియోగం చేసుకోవడం అదృష్ట భాగ్యమన్నారు. ఈకార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, నాగేశ్వరావు, హతిరాంనాయక్, తాళ్ళపల్లిరవి, భాస్కర్, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## యూత్ ఆధ్వర్యంలో అన్నధానం

దంతాలపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నప్రసాద ప్రతిరణ కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రోత్సవాలను పురష్కరించుకుని శనివారం విఘ్నేశ్వరుని వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో హైకోర్టు అడ్వకేట్ ఆజాద్ చంద్రశేఖర్ పాల్గొని పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగాల చందు, కన్నా, వర్షిత్, పవిదం నవదీప్, కేతిరెడ్డి సన్ని, మొగులగాని రాహుల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని రావిరాల గ్రామ వరద బాదితులకు సిఐటియు ఆధ్వర్యంలో 9నిత్యవసర సరులను శనివారం పంపిణీ చేయగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకుల రాజు, కుంట ఉపేందర్ విచ్చేసి మాట్లాడుతూ... వరదలకు గురైన రావిరాల గ్రామ ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం కార్యక్రమం అందచేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగన్న, మల్లయ్య, తోట శ్రీను, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్నేహ, బిందు, సంపూర్ణ, సరోజ, సుధాకర్, ఇనపల్లి సైదులు, గ్రామస్తులు నర్సయ్య, సైదులు, శ్రీను, కర్ణ, సుభద్ర, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం తీరనిలోటు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరనిలోటని పలువురు అన్నారు, శనివారం మృతికి సంతాపంగా మండల కేంద్రం పెద్ద భస్టాండ్‌లో ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈకార్యక్రమంలో గంజి సంజీవరెడ్డి, మండల కార్యదర్శి కంచనబోయిన వెంకన్న, తోట యాకయ్య, ఆమర్, ఆవుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

చిన్నగూడూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని చిన్నగూడూరు ఎస్సై యూసఫ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని స్థానిక బొడ్రాయి బజారు నందు గణపతి విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ఎదుట మహా అన్నదానం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అన్నదానం మహాదానం అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా ఉత్సవ కమిటీల బాధ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరిపెడ మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు యుగేందర్‌రెడ్డి, దోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడమే మోడీ ధ్యేయం



*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

ప్రపంచస్థాయిలో భారతదేశాన్ని పతాకస్థాయిలో ఉంచేవిధంగా అభివృద్ధి పథంలో నడపడమే ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోడీ పనిచేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. గూడూరులో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ బిజెపి దేశ హితం కోసం పని చేసే పార్టీగా అభివర్ణించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనే లక్ష్యంతోనే మోడీ పాలన కొనసాగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యం నెరవేరాలంటే ఇక్కడ కూడా బిజెపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న పార్టీలను చూసామని, ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపిని చూస్తున్నామని, వీరంతా రాష్ట్ర అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి నిర్ధేశించిన ప్రణాళికలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గూడూరు మండలంలో 15వేల పార్టీ సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకొని వాటిని పూర్తి చేసి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. మండలంలో తొలి సభ్వత్వాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్‌కు అందజేసిన సీతయ్య పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్‌తో పాటు మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్న, పడాల నాగరాజు, ఐలు రాము, చెల్పూరి శ్రీశైలం, బల్సుకూరి సంపత్, బత్తుల లక్ష్మణ్, అనిల్, మేషకుమార్, కడిదల సంపత్, మల్లయ్య, విజయశ్రీ, మడిపెద్ది భాస్కర్ పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## రేషన్ బియ్యం పట్టివేత

*గంగారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*



ఓ ఆటోలో 4 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తుండగా గంగారం ఎస్ఐ రవికుమార్ పట్టుకొని విచారణ జరుపుతున్నారు. గంగారంలో శనివారం వాహనాల తనిఖీలో భాగంగా అనుమానాస్పద స్థితిలో కనిపించిన ఆటోలో సోదా చేయగా రేషన్ బియ్యం బయట పడ్డట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలోని చింతగూడెం గ్రామం నుండి ఈ బియ్యం తరలిస్తున్నట్లు ఆటో డ్రైవర్ తెలిపాడన్నారు. బియ్యం తరలిస్తున్న ఇల్లందుకు చెందిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నామని, అక్రమ రవాణాపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## గణేష్ నిమజ్జనాన్ని పకడ్బందీగా చేపట్టాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** గణేష్ నిమ్జనాన్ని పకడ్బందీగా చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులకు సూచించారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువుకట్టపై నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి, స్థానిక కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రజలు గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. మానకొండూర్ చెరువు వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు భారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. వరంగల్, కరీంనగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో విధులు నిర్వహించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు. చెరువు కట్ట సమీపంలో విద్యుత్ దీపాలు, క్రేన్లు, కంచెలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, జడల రమేష్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, ఒగ్గు దామోదర్, రామిడి తిరుపతి, సీఐ స్వామి, తహసీల్దార్ రాజేశ్వరి, మున్సిపల్ డీఈ, ఎంపీడీఓ, ఎంపీవో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ వాకర్స్‌తో నరేందర్ రెడ్డి ముఖాముఖి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో శనివారం ఉదయం వాకర్స్‌తో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడం వలన కార్యకలాపాలను చాలా ఉత్సాహంగా నిర్వర్తించవచ్చని, విధులను చాలా సంతోషంగా నిర్వర్తిస్తామని అన్నారు. ముఖాముఖిలో భాగంగా వారు పలువురు వాకర్లతో సమావేశమై రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మద్దతు తెలపాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని చెప్పారు. విద్యారంగంలో ఆపార అనుభవం కలిగినవాడిగా, జూనియర్ కళాశాలలు ఎదురుకుంటున్న పలు సమస్యలను పరిష్కరించడానికై, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ ముఖాముఖిలో భాగంగా వారు వాకర్స్ అందరిని కలిసి వారి అభ్యర్థిత్వాన్ని తెలిపారు. అందుకు గాను వారందరు మీకే మద్దతిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ప్రచారంలో సైతం ముందుంటామని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, సేవసంస్థల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, సుమారు 250 మంది వాకర్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని వారి అభ్యర్థిత్వాన్ని తెలిపి ముందస్తుగా అభినందనలు తెలియజేశారు.

## జూట్ బ్యాగుల తయారీపై మహిళలకు శిక్షణ

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*




మండలంలోని కొల్లాపురం గ్రామంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జూట్ బ్యాగుల తయారీలో నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక (డిఎపిఎస్‌సి)లో భాగంగా ఈనెల 10న బొద్దుగొండ రైతువేదిక భవనంలో ఈ శిక్షణా శిబిరం ప్రారంభించగా గ్రామంలోని 30 మంది దళిత మహిళలకు జ్యూట్ బ్యాగుల ఫోల్డర్స్, బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చారు. కాగా శనివారం నాటితో ఈ శిక్షణా శిబిరాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, శాస్త్రవేత్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేతన్నలకు శాశ్వత ఉపాధికి అవకాశాలు

- 8 కోట్ల మీటర్ల నాణ్యమైన బట్టతో చీరల ఆర్డర్లు
- పద్మశాలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఎవరు ఊహించని విదంగా నేతన్నలకు శాశ్వత ఉపాది కల్పించాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి వెల్లడించారు. శనివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు పెట్టిన బకాయిలను సైతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నేతన్నలకు ఉపాది కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు వారికి శాశ్వతంగా పని కల్పించే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్నల కోసం 8 కోట్ల మీటర్ల బట్టతో చీరలకు ప్రభుత్వం నుంచి ఆర్డర్లు ఇస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. నేతన్నలు సిరిసిల్లలో అనేక అద్భుతాలు సృష్టిస్తున్నారని సబ్సీడిని కూడ తీసివేసిందని ఆరోపించారు. నాయకులు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో తాము ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ

## విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

*జూలపల్లి,ప్రభాతవార్త*

: జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శనివారం రోజున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 132/33 విద్యుత్ ఉపకేంద్రం 12 ఎకరాల భూమిలో 20 కోట్ల నిధులతో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్షతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్ సింగ్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,చీఫ్ ఇంజనీర్ జై పాపారావు,ఎస్ఈ,ఓఎంసి శ్రీనివాస్,ఎస్ఈ సివిల్ టీవీ రావు,ఈఈ కన్స్ట్రక్షన్ కె.హనుమయ్య,ఏడి గజేందర్, డిఈలు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దేవుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** గణపతి దేవుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అదేవిధంగా వినాయకుని నిమజ్జన వేడుకలను సామరస్యంతో జరుపుకోవాలని రాష్ట్ర ఐటీ మం త్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునితో పాటు పట్టణలోని పలు గణపతి విగ్రహాలను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో అనేక ప్రాముఖ్యమైన దేవాలయాలు ఉన్నాయని ఇక్కడ గణపతి నవరాత్రి ఉత్సవాతు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. గణపతి దేవుని ఆశీస్సులు తనతో పాటు నియోజకవర్గంలోని అందరికి ఉండాలని ఆయన అన్నారు. వినాయక నవరాత్రి వేడుకలు ఎంత ప్రాముక్యంగా జరుపుకున్నారో నిమజ్జన వేడుకలు కూడ సంతోషంగా జరుపుకోవాలని అధికారులకు, పోలీసులకు సహకరించాలని ఆయన అన్నారు. ప్రవల్లిక, రేపాల ఉమాదేవి, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, ఒల్లాల వెంకన్న, కొమురోజు మదూకర్, కొమురోజు వేణు, సురేష్, సుమన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నెల్లుట్ల చెరువును సందర్శించిన సీపీ

## నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి.. వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా

**పభాతవార్త ప్రతినిధి, జనగామ:**
గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా నిమజ్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సీపీ కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్ ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టేందుకు గాను విద్యుత్, నీటిపారుదల, రోడ్లుభవనాలు, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో లైట్లు ఏర్పాటుచేస్తున్నామని, అలాగే విగ్రహాలు తీసుకుని వచ్చే రహదారిలోకూడా లైట్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బారికేడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించినట్లు, క్రేన్‌లను తెప్పిస్తున్నామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా అపశృతులకు తావులేకుండా వినాయక నిమజ్జనం సాఫీగా జరగాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, పోలీసుశాఖ, నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## డీఈవో జ్ఞానేశ్వర్



**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
మండల విద్యాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఎంఆర్‌పి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఈవో వచ్చిన సమయంలో మండల విద్యాధికారి కార్యాలయంలో లేకపోవడం విస్మయాన్ని కలిగించింది. అదేవిధంగా ఆయన పలు రిజిస్టర్లు పరిశీలించారు. హాజరు పట్టిక మధ్యాహ్న భోజన వివరాల గురించి అడుగగా అట్టి వివరాలు కార్యాలయంలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన ఖర్చుల వివరాలకు సంబంధించిన రికార్డులు ఉద్యోగి, తన ఇంటి వద్ద పెట్టుకోవడం ఏమిటని ఇది సరైన పద్దతి కాదని హెచ్చరించారు. అదేవిధంగా కార్యాలయం చుట్టు అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఒక్కరే సిబ్బంది ఉండటం ఏమిటని పద్దతి మార్చుకోక పోతే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం అర్ధరహితం

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడ అర్ధరహితం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రావు అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నర్సంపేటలో అంబేద్కర్ సెంటర్ నుండి చాకలో ఐలమ్మ విగ్రహం వరకు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంఓ ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో తక్కలపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాఫ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బిజెపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని నైజా వ్యతిరేక పోరాటంలో బిజెపి ఏమాత్రం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ భాస్‌మియా, పనాన ప్రసాద్, నాయకులు అక్కపలిన రమేష్, కందిక చెన్నకేశవులు, గన్నారపు రమేస్, చారి, క్రిష్ణ, కవి, సాంబయ్య, పార్థసారథి, యాకూబ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# వరద భాధితులకు అందని ప్రభుత్వ సాయం

## పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

## రాజకీయపార్టీలు, స్వచ్ఛంద సంస్థల సాయమే!

**కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**



ఇటీవల భారీ వర్షాలతో మండలంలో వరద తాకిడికి చెరువులు కుంటలు తెగి పలు గ్రామాలు నీటిమునిగిపోయాయి. దీంతో మండల ప్రజలు తీవ్ర నష్టాన్ని చవి చూడవలసి వచ్చింది. ముఖ్యంగా రైతులు వేసుకునన పంటలు నీట మునగడంతో రైతాంగం మొత్తం రోడ్డున పడవలసి వచ్చింది. వరదల్లో నష్టపోయిన పంటల సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందిస్తామని, వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ మండలంలో నేటికీ అది ఆచరణకు నోచుకోలేదు. అలాగే భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, చెరువులను పరిశీలించి వాటికి కూడా మరమ్మతులు చేపడతామని చెప్పారు.



దెబ్బతిన్న రోడ్లను, చెరువులను ఇటీవల పరిశీలించిన మంత్రి సీతక్క, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ త్వరగా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించినప్పటికీ ఆ దిశగా చర్యలు కానరావడం లేదు. ఇటీవల మహబూబాబాద్ జిల్లాను సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు రూ.5 కోట్లు వరద సాయం కింద ప్రకటించి, నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయమందిస్తామని చెప్పినప్పటికీ మండలంలోని భాధితులకు మాత్రం ఆ సాయం నేటి వరకు అందలేదని వాపోతున్నారు. నిండు కుండల్లాగా మారిన చెరువులు ఒక్కసారిగా తెగిపోవడంతో ఒక్కసారిగా వాటిలో నీటి సామర్థ్యం తగ్గిపోయిందని రైతులు తెలిపారు. ఇప్పటి వరకు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి, ఆర్థికసహాయం రూపంలో సాయం మాత్రమే అందిందని, ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం అందలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ గ్రామానికి కూడా సాయం అందకపోగా రోడ్లు, చెరువుకట్టల పరిస్థితి ఎక్కడవేసిన గొంగళిలాగే ఉంది. ఇటీవల మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ మండల కేంద్రంలో అధికారులతో రివ్యూ చేసి మండలంలో జరిగిన నష్టంపై వారం రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరినప్పటికీ ఆ దిశగా కదలిక ప్రారంభమైన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో వరద నష్టం వల్ల నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితిని ఇప్పటికైనా సరిచేయాలని, దెబ్బతిన్న రోడ్లు, చెరువుకట్టలు, విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పోచమ్మ మైదాన్ రోడ్డు అస్తవ్యస్తం

## మరమ్మతు చేసిన రెండు నెలలకే ప్రధాన పైప్‌లైన్ లీకేజీ

## డిఈలు, ఈఈ, ఏఈల పర్యవేక్షణలో పనులు

## గుత్తేదారు పనితీరు భేష్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఉన్న కొంతమంది గుత్తేదారుల పని లాభదాయకంగా ఉంది. అనేక చోట్ల మంచినీటి సరఫరా చేసే ప్రధాన పైపు లైన్ల లీకేజీలతో తాగునీరు కలుషితం అవుతుంది. కొన్నిచోట్ల ఈ పైప్‌లైన్ లీకేజీల మరమ్మతుల నిర్వహణకు బల్దియా అధికారులు గుత్తేదారులకు అప్పజెపుతుంటారు. ఈ నేపథ్యంలో జూన్‌లోనే పోచమ్మ మైదాన్ జంక్షన్‌లోని సుమారు 40ఏండ్ల క్రితం నాటి మంచినీటి ప్రధాన పైప్‌లైన్ పగలడంతో మరమ్మతు నిమిత్తం బల్దియా గుత్తేదారుకు అప్పగించడం జరిగింది. బల్దియా నుంచి ఇద్దరు డిఇలు, ఈఈలతో పాటు ఏఈ పర్యవేక్షణలో మరమ్మతులు జరగడం గమనార్హం. మరమ్మతు పూర్తి అయిందని జూన్ చివరిలో ట్రయల్ రన్ చేయగా ఒక్కసారిగా మళ్లీపైప్ పగిలి చేసిన మరమ్మతుల పూర్తిగా విఫలమై చూస్తుండగానే ఒక్కసారిగా పోచమ్మ మైదాన్ ప్రాంతమంతా జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న నగర మేయర్ హైదరాబాద్ నుంచి నేరుగా రాత్రి ఘటన స్థలానికి చేరుకుని పర్యవేక్షించారు. తదుపరి మళ్లీ పూర్తిస్థాయిలో కాంక్రీట్‌తో బెడ్ పోసి మరమ్మతులు చేస్తున్నారు. ఈ మరమ్మతులు దాదాపు 15 రోజుల పాటు సాగాయి. ఈ పది రోజులు స్థానిక ప్రజలు వ్యాపారస్తులు, వాహనదారులు నరకం చూస్తున్నారు. ఇదంతా ఒకెత్తు అయితే పట్టుమని మూడు నెలలు కూడా కాకముందే అదేస్థానంలో మళ్లీ లీకేజీ కావడంతో అధికారుల పర్యవేక్షణ, గుత్తేదారు పనితీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం గణేష్ నిమజ్జనం ఉన్నందున పైప్‌లైన్ పనులు ప్రారంభించడం లేదని ఇందుకు గాను పైపు నుంచి లీక్ అవుతున్న మంచినీరును బయటికి పంపించే ప్రక్రియలో భాగంగా ముందస్తుగా తాత్కలిక పైప్ ద్వారా డ్రైనేజీలోకి పంపేందుకు గాను ఏఈ పర్యవేక్షణలో గుత్తేదారు సంబంధించిన కార్మికులు రోడ్డును ఇష్టానుసారంగా తవ్వి వదిలేశారు. పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో రోజుకు అనేక వేలమందితో రద్దీతో పాటు వరుస వ్యాపార సముదాయాలు ఉంటాయి. ఇలాంటి చోట నెలల తరబడి ప్రధాన పైపల్‌లైన్ లీకేజీలు, మరమ్మతు పనుల పేరుతో రోడ్డును ఇష్టానుసారంగా తవ్వడంతో జంక్షన్ వద్ద రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేయర్, కమిషనర్ చొరవ తీసుకుని నిమజ్జనం అనంతరం త్వరితగతిన లీకేజీ మరమ్మతులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు, వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.





